మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 12.06.2026 | సంపుటి : 01 | సంచిక : 157 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 12.06.2026 | Volume : 01 | Issue : 157 | Pages : 12 | Cost : 2/- |



Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )

Ph: 9440032006


## ఈ రాత్రికే భీకర దాడులు తప్పవు

### - మరోమారు ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు



**వాషింగ్టన్,జూన్ 11 :**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరా న్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఈరోజు రాత్రి ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేస్తాం' అని తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. ట్రంప్ ప్రకటన పశ్చిమాసియా దేశా లలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. కేవలం సైనిక చర్యలకే పరిమితం మిగతా2లో...

## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

- మీనాక్షినటరాజన్ పై తెలంగాణలో ఎక్కడా కేసు లేదు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**న్యూఢిల్లీ,జూన్ 11 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాం లో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారిందన్నారు. మిగతా2లో...



## సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

**దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా..?**

**విపక్షాల తీరుపై మండిపడ్డ బిజెపి నేత రామచంద్రరావు**

**సిద్దిపేట,జూన్ 11 :** సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొంగోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎస్‌ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా మిగతా2లో...

## దేశాభివృద్ధికి విద్య, వైద్యమే

# బలమైన పునాది

- విద్య,వైద్యంతోనే వికసిత్ భారత్-2047 లక్ష్యం సాధ్యం
- వెనకబాటు నిర్మూలనకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం
- సామాజిక వెనకబాటుకు విద్యలేమి కారణంగా తేలింది
- తెలంగాణ అభివృద్ధి నమూనాపై ప్రత్యేకంగా ప్రస్తావన
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ ప్రసంగం
- తెలంణాకు ఐఐఎం అసవరాన్ని గుర్తించాలని వినతి
- ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ



**న్యూఢిల్లీ,జూన్ 11 :** దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మిగతా2లో...



## ఎపిలో నేటినుంచి

# బడిగంటలు

### - రెండు నెలల విరామం తరవాత తెరుచుకుంటున్న స్కూళ్లు

**అమరావతి,జూన్ 11 :** ఆంధ్రప్రదేశ్‌లో బడిగంటకు వేళాయింది. దాదాపు రెండు నెలల విరామం తర్వాత స్కూళు తెరుచుకోబోతున్నాయి. శుక్రవారం నుంచి స్కూళ్లు పున:ప్రారంభం అవుతున్నాయని విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు ఏడాది క్యాలెండర్‌ను విడుదల చేసింది. 229 పని దినాలు, 87 రోజులు సెలవు దినాలుగా ప్రకటించింది. పరీక్షల షెడ్యూల్‌ను సైతం విద్యాశాఖ విడుదల చేసింది. రెండు నెలల పాటు చిన్నారులు మిగతా2లో...

## ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

- ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్,జూన్ 11 :** ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. గురువారం జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో మిగతా2లో...



## ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

- భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**సిద్దిపేట,జూన్ 11 :** రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి

మిగతా2లో...

## ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం

**అక్కడి భూములు ఫార్మా కోసం సేకరించాం: మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శలు**



**హైదరాబాద్,జూన్ 11 :** ఫ్యూచర్ సిటీని వందకు వంద శాతం బీఆర్ఎస్ రద్దు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.70వేల కోట్ల ఫార్మా పెట్టుబడులు పోయాయన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. భూములు ఫార్మాకు కాకుండా మార్పులు చేస్తే చట్టం అంగీకరించదన్నారు. ఫార్మాసిటీ కోసం తాను కూడా 17 ఎకరాల భూమి ఇచ్చాను. ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడితే ఊరుకుంటామా అని అన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఈ భూములపై కేసులు వేశారు. జర్నలిస్టులపై ప్రేమ ఉంటే వివాదాలు లేని భూములు ఇవ్వొచ్చు కదా అన్నారు. . ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మేం వ్యతిరేకించం.

మిగతా2లో...

## రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు మంగళం

**ధాన్యం సేకరణలో తీవ్ర నిర్లక్ష్యంగా ప్రభుత్వం**

**తరుగు, రవాణా పేరుతో రైతుల నుంచి 1200 కోట్లు దోపిడీ**

**రైతు పక్షాన తెలంగాణ రక్షణ సేన పోరాటం**

**నల్లగొండలో రైతు రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత**



**నల్గొండ,జూన్ 11 :** తరుగు, రవాణా పేరుతో రైతుల వద్ద నుంచి రూ.1200 కోట్లు కప్పం కట్టించుకున్న సిగ్గు లేని ప్రభుత్వం ఇదంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నల్గొండలో రైతు సమస్యలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్ ఎత్తివేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయశాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. మట్టి తల్లిని అలుసుగా చూస్తూ వ్యవసాయాన్ని కర్మకు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలు రైతులకు కూడా ఇవ్వాలని ప్రభుత్వానికి మిగతా2లో...

## అద్దె భవనాలకు ఇక స్వస్తి

**● ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ● ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం ● మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**హైదరాబాద్,జూన్ 11** రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

మిగతా2లో...

## ఈ రాత్రికే భీకర దాడులు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

కాకుండా, ఇరాన్‌కు అత్యంత కీలకమైన చమురు, సహజవాయు మౌలిక వసతులపై కూడా నియంత్రణ సాధించే దిశగా అడుగులు వేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌కు ప్రధాన చమురు ఎగుమతి కేంద్రంగా ఉన్న ఖర్గ్ ద్వీపం సహా పలు చమురు మౌలిక వసతులను నియంత్రణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. గతంలో వెనెజువెలాపై అనుసరించిన వ్యూహంతోనే ఇరాన్‌ను నియంత్రణలోకి తీసుకుంటామన్నారు. ఇరాన్ నౌకాదళం, వాయుసేన, రాడార్, క్షిపణి నిరోధక వ్యవస్థలతో పాటు రక్షణ రంగానికి చెందిన అన్ని వ్యవస్థలు ఇప్పటికే నాశనమయ్యాయి. సమీప భవిష్యత్తులో ఖర్గ్ ద్వీపాన్ని, ఇతర చమురు కేంద్రాలను స్వాధీనం చేసుకుని ఆయా మార్కెట్లపై నియంత్రణ సాధిస్తాం. వెనెజువెలాలో చేసిన మాదిరిగానే ఇరాన్‌లో కూడా మా ప్రణాళిక ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

## ఎపిలో నేటినుంచి బడిగంటలు

(మొదటి పేజీ తరువాయి)

ఆటాపాటలతో ఎంజాయ్ చేశారు. కుటుంబ సభ్యులతో సరదాగా గడిపారు. ఇప్పుడు మళ్లీ బ్యాగ్‌లు భుజాన వేసుకుని.. పుస్తకాలతో కుస్తీ పట్టే సమయం దగ్గర పడింది. నేటితో వేసవి సెలవులు ముగియడంతో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ బడి బాట పట్టనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. విద్యాశాఖ రూపొందించిన షెడ్యూల్ ప్రకారం.. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 229 పని దినాలు ఉండగా, 87 రోజులు సెలవులు కేటాయించారు. విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు పాఠ్యాంశాల పూర్తి, పరీక్షల నిర్వహణకు అనుగుణంగా ఈ క్యాలెండర్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో దసరా, సంక్రాంతి, క్రిస్మస్ తదితర ప్రధాన పండుగల సందర్భంగా సెలవులను ప్రకటించారు. అలాగే ప్రభుత్వ సెలవులు, ఆదివారాలు కలిపి మొత్తం 87 రోజుల విరామం లభించనుంది. అంతేకాకుండా విద్యాశాఖ వార్షిక పరీక్షలు, త్రైమాసిక, అర్ధవార్షిక పరీక్షల షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, సమయపాలన పాటించడం లక్ష్యంగా పరీక్షల తేదీలను ముందుగానే ప్రకటించినట్లు పేర్కొంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకునే అవకాశం లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలలకు హాజరై విద్యలో మరింత రాణించాలని విద్యాశాఖ ఆకాంక్షించింది.

## సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

(మొదటి పేజీ తరువాయి)

కుకునూర్‌పల్లి మాత్‌పల్లిలో నిర్వహిస్తున్న భాజపా జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో రామచందర్‌రావు పాల్గొని మాట్లాడారు. కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే ఓటు వినియోగించేందుకు వీలు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండటంతో ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను మోసం చేశాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే ఎస్ఐఆర్ పక్రియను నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు. ఎస్ఐఆర్ అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

(మొదటి పేజీ తరువాయి)

నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ వేదికగా మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మీనాక్షి నటరాజన్‌పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా మహిళా అని కూడా చూడకుండా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహించారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.. దేశ చరిత్రలో ఇలా ఎప్పుడు జరగలేదని చెప్పుకొచ్చారు. బీజేపీ వినాశకర రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)

మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఇగ్నైట్ పేరుతో క్యూనెట్ కొత్త అవతారం

### - 5వేల కోట్ల భారీ కుట్ర భగ్నం చేశాం: సిపి సజ్జన్నార్



**హైదరాబాద్,జూన్ 11** గతంలో నిషేధానికి గురైన క్యూనెట్ సంస్థ సరికొత్తగా ఇగ్నైట్ పేరుతో అవతారమెత్తిందని సీపీ సజ్జనర్ తెలిపారు. ఆ సంస్థ చేయాలనుకున్న దాదాపు రూ.5వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేసినట్లు ఆయన వెల్లడించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ అంతర్జాతీయ నెట్‌వర్క్ గత 25 ఏళ్లుగా 'గోల్డ్ క్వెస్ట్', 'క్వెస్ట్ నెట్' 'క్యూనెట్'.. ప్రస్తుతం 'ఇగ్నైట్'గా పేరు మార్చుకుని అమాయకులను దోచుకుందని సీపీ వివరించారు. దేశంలో లక్షల్లో బాధితులున్నారని తెలిపారు. ఇలాంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మామిడిపండ్లు తిని అక్కాచె÷-లలెళ్లు చనిపోయిన ఘటనపై సీసీ సజ్జనర్ స్పందించారు. బాలికల అంతర్గత అవయవాల నమూనాలు భద్రపరచాలని ఆదేశించామని.. వైద్య నిపుణుల అభిప్రాయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బాలికల మరణాలకు కారణాలు కనుగొంటామన్నారు. నారాయణగూడ పీఎస్ పరిధి విఠల్‌వాడిలో ఇద్దరు బాలికలు మృతిచెందిన విషయం తెలిసిందే.

## దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

(మొదటి పేజీ తరువాయి)

నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ డబ్బు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్- 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే సమావేశానంతరం సిఎం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో రెండో దశ తదితర ప్రాజెక్టులపై చర్చించారు.

## ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.
భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు, పాత ఆయకట్టుకు స్థిరీకరణ చేస్తామన్నారు. మున్నేరు - పాలేరు అనుసంధానం.. ఖమ్మం, సూర్యాపేట రైతులకు వరమన్నారు. విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాచలం, ఖమ్మం వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని.. ప్రతి ప్రాజెక్టుకు గడువులు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పాత భూములనే వారికి ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృధా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా?

## రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు మంగళం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కవిత సూచించారు. రైతును రాజు చేసేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని వివరించారు. అన్నదాతల కష్టాలను, వారి గొంతుకను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే నల్లగొండను వేదికగా ఎంచుకున్నట్లు టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పష్టం చేశారు. ఉచిత విద్య, వైద్యం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయంతో పాటు.. రైతుకు గౌరవం ఇవ్వడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆమె ప్రకటించారు. రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కవిత ధ్వజమెత్తారు. పంట చేతికొచ్చినా రైతులకు పెట్టుబడి సాయం అందలేదని.. మృగశిర కార్తె ప్రారంభమైనా ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల కాలేదని మండిపడ్డారు. పెట్టుబడుల కోసం అన్నదాతలు మళ్లీ అప్పులు, తాకట్టుల వైపు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు ధాన్యం కొనుగోళ్లలో రవాణా భారాన్ని రైతులపైనే మోపడమే కాకుండా.. క్వింటాకు 6 కిలోల తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు వ్యవసాయ శాఖపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించకపోవడం.. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మూడుసార్లు రైతు భరోసాను ఎగ్గొట్టారని, రుణమాఫీ కూడా పూర్తి కాలేదని.. కేవలం ఎన్నికల సమయాన్నే చూసి నిధులు విడుదల చేస్తున్నారని విమర్శించారు. రైతులు పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం నిద్ర లేస్తోందని కవిత దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా ప్రాజెక్టులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని కవిత ఆరోపించారు. జిల్లాలో రిజర్వాయర్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని.. మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నల్లగొండకు కూడా నీళ్లు ఇవ్వాలని కోరారు. మరోవైపు అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తామన్న హామీ ఎటు పోయిందని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులే పెద్ద ఎత్తున అసైన్డ్ భూములను కొనుగోలు చేస్తున్నారని.. ఆ భూముల రక్షణ కోసం రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు. 'రైతు డిస్కం' పేరుతో ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసేందుకు, విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని హెచ్చరించారు. తెలంగాణ రక్షణ సేన అనే ఈ కొత్త పార్టీకి, ప్రజల పక్షాన నిలిచే తమ పోరాటానికి ప్రజలందరూ సలహాలు, సూచనలు అందించి మద్దతుగా నిలవాలని కవిత కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో 10 తీర్మానాలు ఆమోదించినట్లు కవిత తెలిపారు. రైతు డిస్కం వద్దని, యూరియా యాప్ తీసేయాలని, బకాయి పడ్డ రైతు భరోసా తక్షణమే అందించాలని, కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలని, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని, మూసీ నదిలో కాలుష్యాన్ని నివారించాలని, నిమ్మ, బత్తాయి రైతులకు అండగా నిలవాలని, పత్తి రైతుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవాలనపి, రైతు సమస్యలపై ఉమ్మడి కార్యాచరణతో భవిష్యత్ ఉద్యమాలు చేయాలని తీర్మానించారు.

## అద్దె భవనాలకు ఇక స్వస్తి

(మొదటి పేజీ తరువాయి)

గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిథిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిథిలావస్థాలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అ÷-దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**● ప్రధానోపాధ్యాయులు మారంపెల్లి ఆంజనేయులు**

**రాయికల్; జూన్ 11(ప్రజావాణి)** ప్రభుత్వ పాఠశాలు పేద,మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే ముఖ్య కేంద్రాలుగా నిలుస్తున్నాయని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారంపెల్లి ఆంజనేయులు అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు చేస్తున్న పని ప్రదేశానికి వెళ్లి తమ పిల్లలను వీరాపూర్ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు



వేయాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పుస్తకాలు,దుస్తులు,మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు ప్రత్యేకంగా అల్పాహారాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు.పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత తల్లిదండ్రులు,ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు అందరూ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుంపల నర్సారెడ్డి,నాయకులు దిండిగాల రామస్వామి గౌడ్,ఇస్మాయిల్,అమరెల్లి ఉపాధ్యాయులు నాంపెల్లి హరికృష్ణ,పంచాయతీ కార్యదర్శి స్వర్ణ,ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, కారోబార్ ప్రశాంత్,మేట్లు ప్రశాంత్,అనుపాల్,లహరి, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైశ్య మహాసభలో కోదాడకు ప్రాతినిధ్యం..

**కోదాడ, జూన్ 11/ ప్రజావాణి** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గంలో కోదాడ పట్టణానికి తగిన ప్రాతినిధ్యం లభించింది. గత 30 సంవత్సరాలుగా వైశ్య సంఘం లో పలు కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటు సంఘ ఐక్యత కోసం పనిచేస్తున్న పట్టణానికి చెందిన గరినే శ్రీధర్ రాష్ట్ర రాజకీయ విభాగపు ఉపాధ్యక్షునిగా, వంగవీటి శ్రీనివాసరావు రాష్ట్ర మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు. గరినే శ్రీధర్ గతంలో మునగాల వైస్ ఎంపీపీగా ఎంపీపీగా పదవులను నిర్వహించాడు. వైశ్య సంఘంలో సూర్యాపేట జిల్లా సంఘం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడంతోపాటు ప్రస్తుతం కోదాడ పట్టణ కాంగ్రెస్ కోశాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. వంగవీటి శ్రీనివాసరావు గతంలో వైశ్య సంఘంలో పలు పదవులు నిర్వహించి ప్రస్తుతం సూర్యాపేట జిల్లా వైశ్య సంఘం మీడియా చైర్మన్ గా, టీయూడబ్ల్యూజే 143 యూనియన్ నియోజకవర్గ అధ్యక్షునిగా బాధ్యతలను నిర్వహిస్తున్నాడు. వీరిని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, ఆవోపా జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు యర్ర శ్రీనివాసరావు, వైశ్య ప్రముఖులు గరినే కోటేశ్వరరావు, పైడిమరి సత్యబాబు, పైడిమర్రి వెంకటనారాయణ, రాయపూడి





వెంకటనారాయణ, వెంపటి మధు, చల్లా రామ్మూర్తి, చల్లా ప్రకాష్ రావు, కందిబండ వెంకటేశ్వరరావు యాదా సుధాకర్, స్వర్ణ భారతి, అవోప, వాసవి క్లబ్స్ బాధ్యులు అభినందించారు.

# ఘనంగా కోదాడ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు..

- **శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు..**
- **మిత్ర మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభినందనలు శుభ కాంక్షలు..**
- **అందరి ఆశీస్సులకు,అభిమానానికి ఋణ పడి ఉంటా.... రావెళ్ళ**

**కోదాడ, జూన్ 11/ ప్రజావాణి** కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావెళ్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు గురువారం కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు మిత్ర మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబులు రావెళ్ల కృష్ణారావుతో కేక్ కట్ చేయించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల ప్రచారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో కృషి చేస్తున్న నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.



గోపిరెడ్డి నగర్ ప్రాంతంలో వినాయక చవితి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలు, సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు క్రీడా కార్యక్రమాలు, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ ద్వారా ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా రావెళ్ల కృష్ణారావు ఎదిగారని పలువురు వక్తలు పేర్కొన్నారు. సేవా దృక్పథం, సామాజిక బాధ్యత, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకత్వ లక్షణాలు ఆయనను ప్రజలకు మరింత చేరువ చేశాయని అభిప్రాయపడ్డారు.భగవంతుని అనుగ్రహంతో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలిగి మరెన్నో జన్మదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవడంతో పాటు రాజకీయ, సామాజిక రంగాలలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం



మిత్రులు, అభిమానులు శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి, కేక్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రావెళ్ల కృష్ణారావు మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై చూపుతున్న ప్రేమ, ఆదరణ, అభిమానాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, మిత్రుల సహకారం, పార్టీ నాయకత్వ ప్రోత్సాహంతో మరింత సేవాభావంతో ముందుకు సాగుతానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ ఖాజా, పాశం శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు అత్తూరి ప్రసాద్ ( లైటింగ్), మైలార్శెట్టి భాస్కర్, మట్టపల్లి సాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జమ్మికుంటకు హరీష్ రావు రాక

- **సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**
- **రూరల్ ఇంచార్జ్ పింగళి రమేష్**

**జమ్మికుంట జూన్ 11 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలోని ఎం. పీ.ర్ .గార్డెన్ లో నేడు నిర్వహించే బి. ఆర్. ఎస్ సభ్యత్వ నమోదు అలాగే ఎస్. ఐ .ర్ పై అవగాహన కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రానున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా కే.డీ.సీ.సీ బ్యాంకు వైస్ చైర్మన్ జమ్మికుంట రూరల్ ఇన్చార్జ్ పింగళి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక బి.ఆర్.ఎస్ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుందని జమ్మికుంట మండల పరిధిలోని 20 గ్రామాల ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు బూతు లెవెల్ నాయకులు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం



చేయాలని రమేష్ తెలిపారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి ఉదయం 10-00 గంటల వరకు స్థానిక ఎం. పి. ఆర్. గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని కార్యక్రమం అనంతరం భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం బి.ఆర్.ఎస్ సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేసే సభ్యత్వాలు పెంచాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ఏస్. ఐ. ర్ పై బూతు లెవల్ ఇన్చార్జిలకు అవగాహన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తోపాటు టెక్నికల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ చిరుమల్ల రాకేష్ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగ్రపల్లి ఎంపిటిసి తోట లక్ష్మణ్ బి.ఆర్.ఎస్ సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి నాగంపేట మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి తనుగుల మాజీ సర్పంచ్ చిలుముల రామస్వామి అంకుశ పూర్ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ యూత్ నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ వోల్లాల శ్రీకాంత్ గౌడ్ అప్పని హరీష్ వర్మ జోడు కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు

# అల్లీపూర్ లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

**రాయికల్; జూన్ 11(ప్రజావాణి) :**రాయికల్ మండలంలోని అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం వివిధ గ్రామాల్లో "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమాన్ని నిర్వహించారు.అయోధ్య, అల్లీపూర్, కిష్టంపేట, శ్రీరాంనగర్, సింగరావుపేట,కుర్మపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన,విశాలమైన తరగతి గదులు,ఆటస్థలం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు,ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం సౌకర్యాలు ఉన్నాయని తల్లిదండ్రులకు వివరించారు.టీచర్ల కృషితో 30 మంది విద్యార్థులను తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఇది బడిబాట కార్యక్రమానికి దక్కిన పెద్ద విజయంగా టీచర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్,బొమ్మకంటి రవి కుమార్, రతిలాల్, ఆనంద్, శంకరయ్య, జీవన్ రెడ్డి,కృష్ణప్రసాద్,కన్నవేని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధిత కుటుంబం



**ప్రజావాణి, ప్రతినిధి నక్క సునీల్ కుమార్ జూన్ 11:**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని కర్జపల్లి గ్రామంలో భారీ వర్షం, ఈదురు గాలుల కారణంగా ఓ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. గ్రామానికి చెందిన డోంగ్రీ విశ్వనాథ్ (52), నివాసముంటున్న ఇంటి పైకప్పుపై ఉన్న రేకులు బలమైన గాలులకు ఎగిరిపోయాయి. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఇంట్లోని గృహోపకరణాలు, ఇతర సామగ్రికి కూడా నష్టం జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం బాధిత కుటుంబం వర్షం నుంచి రక్షణ లేక ఇబ్బందులు పడుతోంది. ఈ ఘటనపై, సంబంధిత రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ శాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించి, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.

# రెండు రోజుల పాటు మంథనిలో తాగునీటి సరఫరా నిలిపివేత

**మంథని నియోజకవర్గం, జూన్ 11, ప్రజావాణి:** మంథని పట్టణ ప్రజలకు మున్సిపాలిటీ ముఖ్య గమనిక జారీ చేసింది. లద్నాపూర్ వద్ద మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ పగిలిపోవడంతో మరమ్మతు పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో జూన్ 11 (గురువారం), జూన్ 12 (శుక్రవారం) తేదీల్లో రెండు రోజుల పాటు కుళాయిల ద్వారా తాగునీటి సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు.అందువల్ల పట్టణ ప్రజలు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, మున్సిపాలిటీకి సహకరించాలని చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, కమిషనర్ ఎన్. మనోహర్ విజ్ఞప్తి చేశారు. మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే సాధారణ నీటి సరఫరా పునరుద్ధరించబడుతుందని తెలిపారు.




# కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేను కలిసిన నారాయణ రెడ్డి



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ గారిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన చేగుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు.

# అందోల్--జోగిపేట్ మున్సిపల్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**మన సమగ్ర ప్రజావాణి జూన్ 11 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్--జోగిపేట్ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణలక్ష్మి పథకం కింద 28 మంది, షాదీ ముబారక్ పథకం కింద 13 మంది లబ్ధిదారులకు చెక్కులను ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, అధికారులు రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ఈ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు ) కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది,ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతి పాఠశాల పచ్చని ఉద్యానవనంగా మారాలి"

**● జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీల పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా సైన్స్ అధికారి వి. హనుమంతు పిలుపు**



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 11** విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన, బాధ్యతా భావాన్ని పెంపొందించేందుకు తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ -- విత్తనం నుండి వృద్ధి వరకు-2026" వాల్ పోస్టర్‌ను గురువారం పెద్దపల్లి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆవిష్కరించారు.స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక సమావేశంలో జిల్లా పరీక్షల, విజ్ఞానశాస్త్ర పర్యవేక్షకులు వి. హనుమంతు పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రకృతిపై ప్రేమ, పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏక్ పెడ్ మా కే నామ్" అనే సందేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆశయాలకు అనుగుణంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటడమే కాకుండా, వాటిని వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించే బాధ్యతను స్వీకరించాలని సూచించారు.అనంతరం నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా కోఆర్డినేటర్ గూళ్ల అంజన్ కుమార్ మాట్లాడుతూ, నేడు నాటే చిన్న మొక్కే రేపటి భవిష్యత్తుకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతి పాఠశాల ఒక పచ్చని ఉద్యానవనంగా మారాలన్నదే ఈ పోటీల ప్రధాన లక్ష్యమని చెప్పారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల విద్యాధికారి టి. సురేంద్ర కుమార్, మండల విద్యాశాఖ అధికారులు డి. లక్ష్మణ్, ఐ. విజయ్ కుమార్, వివిధ స్కూల్ కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాల అమలుపై గవర్నర్‌కు వినతి

● ఎం ఏల్ సి మల్క కొమరయ్య



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 11** హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు తెలంగాణలో సమర్ధవంతంగా అమలు కావడం లేదని పేర్కొంటూ, వాటి అమలుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య రాష్ట్ర గవర్నర్‌ను కోరారు. ఈ మేరకు గురువారం లోక్‌భవన్ లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ను కలిసి ప్రత్యేక వినతిపత్రం సమర్పించారు. జల్ జీవన్ మిషన్, పీఎం సురక్షా బీమా యోజన, ఫసల్ బీమా యోజన, సాయిల్ హెల్త్ కార్డు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఆర్థిక భరోసా కల్పించే ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని మల్క కొమరయ్య వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దాదాపు 22 పథకాలను తెలంగాణలో పూర్తిస్థాయిలో అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని గవర్నర్‌ను కోరారు.

## జమ్మికుంటలో ఎంపీఆర్ గార్డెన్ లోబిఆర్ ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలి

● బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్



**జమ్మికుంట జూన్ 11 (ప్రజావాణి)** హుజూరాబాద్ : ఈ నెల 12 న జమ్మికుంట ఎంపీఆర్ గార్డెన్ లో నిర్వహించ తలపెట్టిన బి ఆర్ ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం తో పాటు సర్ పై నిర్వహించే శిక్షణ కార్యక్రమం లో మాజీ మంత్రులు తన్నీరు హరీశ్ రావు తాటిపర్తి జీవన్ రెడ్డి గంగుల కమలాకర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హుజురాబాద్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇంచార్జ్ చిరుముళ్ల రాకేష్ పాల్గొంటారని తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయ కమిటీ సభ్యులు బిఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి గం దె శ్రీనివాస్ కటుకూరి మల్లా రెడ్డి కొలిపాక శ్రీనివాస్ మొలుగు పూర్ణ చందర్ గఫార్ బండ నరేష్,పోరెడ్డి శాంతన్ రెడ్డి పుల్లూరి ప్రభాకర్ రావు తాళ్లపెల్లి శ్రీనివాస్ మంద సతీష్ ధనవర్ష రాజు ఆర్కే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తవణంపల్లి మండలం లోని మామిడి గుజ్జు పరిశ్రమలను పరిశీలించిన చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర





**తవణంపల్లి జూన్ 11 ప్రజావాణి:** తవణంపల్లి మండలంలోని మిట్టపల్లి నందు ఎఫ్ 3 మామిడి గుజ్జు పరిశ్రమలను తనిఖీ చేసిన చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజేంద్ర ఈ సందర్భంగా గురువారం ఉద్యాన అధికారి , జి. సతీష్ఉద్యాన సహాయసంచాలకు, కోటేశ్వరరావు తహసిల్దార్ మాధవ రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ట్రాక్టర్లు వెయిటింగ్ లేకుండాచూసుకోవాలని,ఏ రోజు ధర ఆ రోజు ఫ్యాక్టరీ వద్దడిస్ప్లేచేయాలని,రైతుల వద్ద సరైన ధరకే కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఉద్యాన అధికారిని, సాగరిక ఉన్నారు

# పశువుల షెడ్డు నిర్మాణానికి ముగ్గు వేసిన సర్పంచ్



**మంథని నియోజక వర్గం, జూన్ 11, ప్రజావాణి:** మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన పరిషవేన సంతోష్ కుమార్ యాదవ్‌కు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.1 లక్ష వ్యయంతో మంజూరైన పశువుల షెడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ గురువారం ముగ్గు వేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పశువులు, మేకలు,గొర్రెలు పెంచుతున్న వారు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఓంకార్, వార్డు సభ్యుడు అనిల్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, కవాటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహుడికి లక్ష పుష్పార్చన...





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 11:**తెలంగాణ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధి గాంచుతున్న ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో బుధవారం రోజున ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు నిత్య పూజల అనంతరం ఆలయ అర్చకులు అంగరంగ వైభవంగా లక్ష పుష్పార్చనను ఘనంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లను బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి వివిధ రకాల రంగురంగు పూలతో స్వామి అమ్మవార్లకు లక్ష పుష్పార్చనను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర చార్యులు , వెంకన్న చార్యులు , మురళి చార్యులు , అనిల్ కుమార్ చార్యులు , ప్రశాంత్ చార్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి కేంద్రం అండగా నిలవాలి కేవీకే సమావేశంలో బండి సంజయ్‌కు సంద మహేందర్ వినతి

● ప్రకృతి వ్యవసాయ విశిష్టతలను వివరించి కేంద్ర మంత్రిని సన్మానించిన సంద మహేందర్ మోదీ 12 ఏళ్ల పాలనా విజయాల పుస్తకాల అందజేత

**జమ్మికుంట జూన్ 11 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారుఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ కార్యకర్త సంద మహేందర్ కేంద్ర మంత్రితో ప్రత్యేకంగా భేటీ అయి ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యం రైతులకు కలిగే ప్రయోజనాలు రసాయన రహిత సాగు అవసరం భూసార పరిరక్షణ ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి వంటి అంశాలను సవివరంగా వివరించారుప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న అధిక సాగు ఖర్చులు రసాయన ఎరువుల వినియోగం వల్ల ఏర్పడుతున్న సమస్యలకు ప్రకృతి వ్యవసాయం సమర్థవంతమైన ప్రత్యామ్నాయమని సంద మహేందర్ తెలిపారు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన కోరారు అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రకృతి వ్యవసాయ ఉద్యమానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా దేశంలో అమలైన అభివృద్ధి సంక్షేమ వ్యవసాయ మౌలిక వసతుల రంగాల



విజయాలను వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక పుస్తకాలను సంద మహేందర్ కేంద్ర మంత్రికి అందజేశారు దేశ అభివృద్ధిలో రైతాంగం కీలక పాత్ర పోషిస్తోందని, రైతుల సంక్షేమానికి ప్రకృతి



వ్యవసాయం వంటి సుస్థిర వ్యవసాయ విధానాలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు రైతులు ఆరోగ్యకరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించి భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక ఆదాయాన్ని సాధించాలని సూచించారుఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు రైతులు ప్రజాప్రతినిధులు సామాజిక కార్యకర్తలు బీజేపీ నాయకులు ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహకులు పాల్గొన్నారు రైతుల్లో ప్రకృతి వ్యవసాయంపై మరింత అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని నిర్ణయించారు

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...

● లబ్ధిదారులకు చెక్కులనందజేసిన ప్రభుత్వ విప్.
● ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 11**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట తన కార్యాలయం వద్ద లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తున్న పథకాలలో కళ్యాణ లక్ష్మి ఒక ముఖ్యమైన పథకమని తెలిపారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా వెనుక బడిన



కుటుంబాలకు చెందిన కుమార్తెల వివాహ సమయంలో ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ భరోసా కల్పిస్తున్నదని చెప్పారు. అలాగే ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి ,సంక్షేమ కార్య క్రమాలు సమన్వయంతో కొనసాగుతున్నాయని,ప్రతి అర్హుడికి ప్రభుత్వ



పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు,మహిళా లబ్ధిదారులు వారి కుటుంబసభ్యుల ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

## జడ్ పి హెచ్ ఎస్ కోరపల్లి పాఠశాలలో బడిబాట కార్యక్రమం

● పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి

**జమ్మికుంట జూన్ 11(ప్రజావాణి)**జమ్మికుంట మండలంలోని కొరపల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు గురువారం రోజున బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా ఉపాధ్యాయ బృందం రెండు విభాగాలుగా విడిపోయి ఒక విభాగం వారు విలాసాగర్ గ్రామంలో మరొక విభాగం వారు సైదాబాద్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బడి ఈడు వయసున్న పిల్లలందరినీ జడ్.పి. హెచ్.ఎస్ కోరపల్లి పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరించారు ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతుందని ఉచిత మధ్యాహ్న



భోజనము ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోటు పుస్తకాలు ఉచితంగా అమ్మాయిలకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు



కరాటే శిక్షణ ఆటలలో శిక్షణ ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు ఉచితంగా అందుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పి రాజయ్య పెండెం శ్రీనివాస్ ఆవాల నరహరి పి.రాజు సి రవి కాంత్ రాజు విజేందర్ రెడ్డి క్రాఫ్ట్ ఇన్స్ట్రక్టర్ శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు

## వాహనాన్ని నిలుపలేము... బస్సు సేవలు వినియోగించుకోలేం

**చిలుకూరు జూన్ 11(ప్రజావాణి):**సూర్యాపేట జిల్లాలోని చిలుకూరు మండల కేంద్రానికి తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో మైలురాయి పోషించిన యోధులు జన్మించిన చరిత్ర కలదు. అలాంటి చరిత్ర ఉన్న చిలుకూరులో ఆర్టీసీ సేవలను వినియోగించుకునే అవకాశం లేకపోగా రహదారిపై నిలుచోటానికి కూడా అడుగు స్థలం లేదు. ఇదిలా ఉంటే జాతీయ రహదారి స్థలాన్ని ఆక్రమణ చేయడంతో పాటు, పదిమందికి విద్యను అందించే పాఠశాల భవనాన్ని ఆసరా చేసుకొని రేకుల దుకాణాలను ఏర్పాటు చేసి జాతీయ రహదారి మొత్తాన్ని మూసి వేశారు. ఈ ప్రాంతంలో రోడ్డు దాటాలన్న, భారీ వాహనాలు, చిన్న చిన్న వాహనాలు సైతం యూటర్న్ తీసుకోవాలంటే అదొక నరకప్రాయమే. ఇన్ని సమస్యలు ఈ ప్రధాన కేంద్రంలో ఉన్న అటు జాతీయ రహదారి వారికి కానీ, గ్రామపంచాయతీ అధికారులకు కానీ, పాఠశాల నిర్వహించే ఉపాధ్యాయులకు కూడా మాకు ఎందుకులే అన్న చందాన మిన్నకుంటున్నారు. దుకాణ యజమానులు పాఠశాల భవన కిటికీలను మూసివేయడంతో



పాటు, భవనానికే దుకాణానికి సంబంధించిన రేకులు వేసేందుకు పైపులు అమర్చుకున్నారు. ఈ విషయంలోనూ విద్యాశాఖ మండల అధికారి గాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కానీ ఏ మాత్రం మాట్లాడకపోవడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఈ దుకాణాల అద్దెల విషయంలోనూ గ్రామంలో గుసగుసలాడుతున్నారు. దుకాణాల సముదాయాలను తొలగించడంతోపాటు,



ప్రయాణికులు వేచి ఉండేందుకు ఈ రహదారికి ఇరువైపులా. బస్ షెల్టర్ లు. ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. రహదారి ఆక్రమణ విషయంలో జాతీయ రహదారి అధికారులను మాకు సంబంధం లేదు మీ గ్రామపంచాయతీ వాళ్ళే చూసుకుంటారని, గ్రామపంచాయతీ వారిని అడిగితే అది జాతీయ రహదారి పరిధిలోకి వస్తుందని, సంబంధిత అధికారులే చర్యలు తీసుకుంటారని మాటలతో దాట వేస్తున్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి





**మంథని నియోజక వర్గం, జూన్ 11, ప్రజావాణి:**మంథని మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి డా. నవ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాల స్టాక్ రిజిస్టర్లు, సంబంధిత పత్రాలను పరిశీలించి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయించినా, పాత ఎరువులను పెరిగిన ధరలకు అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే సూర్యపల్లి రైతు వేదికలో నిర్వహించిన "చెత్తి బచావో" కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త వెంకన్న పాల్గొని సేంద్రియ వ్యవసాయానికి రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, "నేలను మనం కాపాడితే నేల మనల్ని కాపాడుతుంది" అని పేర్కొన్నారు.

# ఊరూ...వాడ 'బెల్ట్' షాపులు...?

- యథేచ్ఛగా బెల్టు షాపుల దందా...?
- మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్న బెల్ట్ షాపులు.
- మద్యం సీసాకు 50 నుంచి 60 అదనపు వసూలు...?
- ప్రేక్షక పాత్రలో ఎక్సైజ్ శాఖ అధికారులు.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 11** యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి ఆలేరు నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో బెల్టు షాపుల దందా యథేచ్ఛగా కోన సాగుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో బహిరంగంగానే మద్యం విక్రయాలు కొన సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైనర్లకు సైతం మద్యం అందుబాటులోకి వస్తోందని , పాఠశాలలు --వసతి గృహాల పరిసరాల్లో కూడా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఆయా గ్రామాల స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం , వైన్ షాపుల నుంచి బెల్టు షాపులకు మద్యం సీసాలు తరలించి అక్రమంగా విక్రయాలు నిర్వ హిస్తున్నారు. రాత్రివేళల్లో ఒక్కో మద్యం సీసాపై రూ.50 నుంచి రూ.60 వరకు అదనంగా వసూలు చేస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారని మద్యం ప్రియులు చెబుతున్నారు.ఈ వ్యవహారం బహిరంగం గానే కోనసాగుతున్నప్పటికీ ఎలాంటి తనిఖీలు , చర్యలు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా భువనగిరి మండలం , యాదగిరిగుట్ట మండలం,మోట కొండూరు మండలం , ఆత్మకూరు మండలం , వలిగొండ మండలం , పోచంపల్లి మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో అధికారుల సైతం గ్రామాల్లో బెల్ట్ షాపుల గురించి పట్టించుకోక పోవడం మద్యం సీసాల మీద స్టిక్కర్లను వేస్తూ అధికారికంగా పరిమిషన్లు అన్నట్లుగా ఉందని ప్రజా ప్రతినిధులు , అధికార యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమని అంటున్నారు.

అక్రమ మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ , సిఐ కమిషనర్‌కు కూడా ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేదని వా పోతున్నారు. కొన్ని గ్రామాల ప్రాంతాల్లో బెల్టు షాపుల వద్ద గుమికూడి మద్యం సేవిస్తూ గొడవలకు దారితీస్తూ చంపుకునే స్థాయి వరకు గొడవలు చెల్లరేగుతున్నాయని , దీని కారణంగా ట్రాఫిక్ అంత రాయం , ప్రమాదాల ముప్పు పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితులపై కూడా ఈ దందా ప్రభావం చూపు తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదుల మీద ఫిర్యాదులు వెళ్తున్నా చర్యలు లేకపోవడంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. సుమారుగా భువనగిరి ఆలేరు నియోజకవర్గల వ్యాప్తంగా సుమారు 5000కి పైగా బెల్ట్ షాపులు ఉన్నట్టు సమాచారం వైన్ షాపులు ప్రభుత్వం నిర్ధారించిన సమయం కన్నా ముందే మూసివేస్తూ బెల్టు మాఫియాను ప్రోత్స హిస్తున్నారు. సంబంధిత శాఖలు వెంటనే సమగ్ర విచారణ జరిపి బెల్టు షాపుల దందాకు అడ్డుకట్ట వేయాలని , అక్రమ విక్రయాలకు పాల్పడు తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు మహిళ డిమాండ్ చేస్తున్నారు.ఫిర్యాదులు కాగితాలకే పరిమితమవుతాయా...? లేక బెల్టు షాపుల దందా పై అధికారులు ఉక్కుపాదం మోపుతారా...? అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. గ్రామ పంచాయతీలకు సహకరిస్తూ మద్యం రహిత గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దే విధంగా ఎక్సైజ్ అధికారులు సహకరించాలని రెండు నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

# అత్యంత క్లిష్టమైన గర్భధారణ కేసును విజయవంతంగా నిర్వహించిన

- జిల్లా ఆసుపత్రి వైద్య బృందం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 11** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామానికి చెందిన 27 ఏళ్ల గర్భిణి గత కొంతకాలంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో క్రమం తప్పకుండా గర్భధారణ సంబంధిత వైద్య పరీక్షలు యాంటినేటల్ చెకప్‌లు చేయించుకుంటున్నారు.సాధారణ అల్ట్రాసౌండ్ స్కానింగ్ నిర్వహించగా ఆమెకు కంప్లీట్ ప్లాసెంటా ప్రీవియా (కంప్లీట్ ప్లేసెంట ప్రావయ ) ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ పరిస్థితిలో ప్లాసెంటా గర్భాశయ ద్వారం (ఇంటర్నల్ ఓస్)ను పూర్తిగా కప్పివేస్తుంది. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐ ఎం ఆర్ ఐ పరీక్షలో కూడా ఇదే నిర్ధారణ కావడంతో వైద్యులు ప్రత్యేక పర్యవేక్షణలో చికిత్స అందించారు.ప్రసవ సమయంలో తీవ్ర రక్తస్రావం సంభవించే ప్రమాదం ఉన్నందున జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ సూచనల మేరకు వైద్య బృందం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. శస్త్రచికిత్స కోసం నాలుగు యూనిట్ల రక్తాన్ని సిద్ధంగా ఉంచి, అత్యంత జాగ్రత్తతో సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించారు.శస్త్రచికిత్స సమయంలో రక్తస్రావాన్ని సమర్థవంతంగా నియంత్రిస్తూ తల్లి, శిశువు ఇద్దరినీ క్షేమంగా ఉంచడంలో వైద్య బృందం విజయవంతమైంది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు.తల్లి, శిశువు సురక్షితంగా ఉండటంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్‌తో పాటు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సలో గైనకాలజిస్టులు డాక్టర్ మంజుల, డాక్టర్ శ్రీదేవి, అనస్థీషియా వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కృష్ణవేణి పాల్గొన్నారు. విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించిన వైద్య బృందం, ఆపరేషన్ థియేటర్ (ఓటీ ) సిబ్బందిని సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

# కొనసాగుతున్న యాదగిరి గుట్ట దేవాలయంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియ...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 11** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన అభ్యర్థుల ఎంపిక కార్య క్రమానికి విశేష స్పందన లభించిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధ , గురువారం రోజున నిర్వహించిన స్కిల్ టెస్ట్ , ఇంటర్వ్యూలకు మొత్తం 360 మంది అర్హులైన అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు పంపగా వాటిలో 225 మంది అభ్యర్థులు హాజరయ్యారని చెప్పారు. బుధవారం రోజు నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో పరిచారక (ప్రధాన ఆలయం) , డోలు , శృతి , సహాయ పాచక (రామానుజన కుటం) , సహాయ పాచక (బ్రాహ్మణ సత్రం) విభాగాలకు సంబంధించిన 39 పోస్టుల కోసం 193 గాను అందగా 121 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. గురువారం రోజు పరిచారక (శివాలయం) , సన్నాయి , తాళం , సహాయ పాచక (అన్నదానం) , సహాయ పాచక (ప్రసాద విక్రయం) విభాగాలకు సంబంధించిన 18 పోస్టుల కోసం 167 గాను , 104 మంది అభ్యర్థులు ఎంపిక ప్రక్రియకు హాజరయ్యారని, దేవస్థాన సేవల నిర్వహణ ను మరింత సమర్థ వంతంగా , భక్తులకు నాణ్యమైన సేవలు అందించే దిశగా అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేయుటకు పార దర్శక విధానంను అవలంబించుటలో ఇది ఒక ప్రధాన భాగమని కార్య నిర్వహణాధికారి తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా , నిష్పాక్షికంగా నిర్వహించ బడిందని పేర్కొన్నారు.అభ్యర్థులు చూపిన ఆసక్తి , స్పందన పట్ల దేవస్థానం కృతజ్ఞతలు తెలియజేస్తూ , తుది ఎంపిక ఫలితాలను ప్రభుత్వ ఆదేశాలు , నిబంధనల ప్రకారం త్వరలో ప్రకటిస్తామని ఆలయ కార్యనిర్వాహణ అధికారి వెల్లడించారు.

# కలెక్టరేట్ లో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం...

- నమోదు ప్రక్రియను సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 11** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం గురువారం రోజు కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నందు నిర్వహించ బడింది. ఈ సమావేశంలో వైద్య సంస్థల నమోదు , నియంత్రణ ఏసిటి , 2010 నిబంధనల ప్రకారం జిల్లా లోని ఆసుపత్రులు , క్లినిక్‌లు , డయాగ్నస్టిక్ సెంటర్లకు శాశ్వత నమోదు మంజూరు ప్రక్రియకు సంబంధించిన అంశాలను సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలోని వివిధ వైద్య సంస్థల నుండి శాశ్వత నమోదు కోసం అందిన 17 పెండింగ్ దరఖాస్తుల పై , జిల్లా కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు గతంలో ఏర్పాటు చేసిన తనిఖీ బృందాలు సమర్పించిన తనిఖీ నివేదికలను కమిటీ సభ్యులు పరిశీలించారు. ఆయా వైద్య సంస్థలు చట్టంలో పేర్కొన్న ప్రమాణాలను పాటిస్తున్నాయా..లేదా అనే అంశాల పై విస్తృతంగా చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.అలాగే , జిల్లాలో కొత్తగా 16 శాశ్వత నమోదుకు దరఖాస్తు చేసుకున్న మరికొన్ని ప్రైవేటు వైద్య సంస్థల తనిఖీల కోసం జిల్లా కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బృందాల ద్వారా తనిఖీలు చేయడం కొరకు అనుమతులు మంజూరు చేయడం జరిగింది. సమావేశంలో వైద్య సంస్థలలో ఫైర్ సేఫ్టీ ప్రమాణాల అమలు పై ప్రత్యేకంగా చర్చించారు. ఆసుపత్రులు , క్లినిక్‌లు మరియు డయాగ్నస్టిక్ కేంద్రాలలో అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు , ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు , అత్య వసర నిష్క్రమణ మార్గాలు , ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ల నిర్వహణ , సిబ్బందికి శిక్షణ వంటి అంశాల పై విస్తృతంగా చర్చించడం జరిగింది. ప్రతి వైద్య సంస్థ తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ జిల్లా లో వైద్య సేవల నాణ్యత పెంపొందించడంతో పాటు రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , వైద్య సంస్థలు ఏసిటి-2010 నిబంధనలను ప్రతి వైద్య సంస్థ కచ్చితంగా అమలు చేయాలని ఈ సమావేశం లో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మినారాయణ , వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. యం. మనోహర్ , జిల్లా ఫైర్ అధికారి మధుసూదన్ రావు , నోడల్ ఆఫీసర్ డా. వీణ , డా. ఇందిరా , ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ యై. పద్మ , డిప్యూటీ డిఈఎంఓ పాల్గొన్నారు.

# కుసంగి గ్రామంలో దొంగల హల్ చల్

- గ్రామంలో ఆకతాయిలకు అడ్డు లేదు..
- 15 రోజుల్లో రెండు సార్లు సింగల్ ఫేస్ స్టార్టర్ ఎత్తుకెళ్లారు



**టేక్మాల్ జూన్ 11 మన ప్రజావాణి** టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో కొంతమంది జులాయి గాళ్లు అలజడి సృష్టించాలనో లేక మాకెవ్వరు అడ్డులేరు అని అనుకుంటున్నారో తెలియదుగానీ, కొందరు అల్లరిమూకలు,పనికిమాలిన వెదవలు గ్రామంలోని 4వ వార్డులోని (కుమ్మరి గడ్డ) స్థానిక సింగిల్ ఫేస్ మోటర్ యొక్క స్టార్టర్ 15 రోజుల్లో రెండు సార్లు ఎత్తుకుపోవడం జరిగింది...రోజు గ్రామంలో చెత్త తరలించే రిక్షాల టైర్లల్లో గాలి తీసివేసి తీసి వేస్తున్నారు ఇలాంటి చర్యలకు పాలుపడుతూ శునకానందం పొందడం అవివేకమైన పని...గ్రామ పెద్దలు,కుల సంఘాల పెద్దలు,గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,యువకులు అందరు కూడా ఇలాంటి చర్యలను గమనించగలరు...ఇలాంటి చర్యలకు పాల్పడేవారికి తగిన గుణపాఠం చెప్పాలి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే గ్రామ పెద్దలు సమక్షంలో తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుంది. అదే విధంగా పోలీస్ వారిచేత తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది..గ్రామం ప్రశాంతంగా,సుభిక్షంగా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇంటి అనుమతుల వ్యవహారంపై కలెక్టర్ సీరియస్.. మల్కాపూర్ పంచాయతీలో రికార్డుల జల్లెడ!

- రికార్డులు, ఆన్‌లైన్ డేటాపై సమగ్ర తనిఖీ.
- మరిన్ని అక్రమాలపై విచారణ జరపాలని వార్డు సభ్యుల డిమాండ్.



**కొండాపూర్, జూన్ 11 (ప్రజావాణి):** కొండాపూర్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ మల్కాపూర్‌లో ఇంటి నిర్మాణ అనుమతులకు సంబంధించిన ఫిర్యాదు జిల్లా స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ ఉమాహారతి బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక విచారణ నిర్వహించి సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటి నిర్మాణ అనుమతి కోసం గతంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నప్పటికీ సరైన అనుమతులు మంజూరు కాలేదని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించింది. ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు.దీంతో సబ్ కలెక్టర్ ఉమాహారతి, జిల్లా పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకుని ఇంటి నిర్మాణ అనుమతులకు సంబంధించిన దస్త్రాలు, ఆన్‌లైన్ నమోదు వివరాలు, రికార్డులను పరిశీలించారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై అన్ని కోణాల్లో విచారణ జరిపి వాస్తవాలను సేకరించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమాహారతి మాట్లాడుతూ, ఫిర్యాదులోని అంశాలను రికార్డులు మరియు ఆన్‌లైన్ డేటా ఆధారంగా పరిశీలించామని, పూర్తి స్థాయి నివేదికను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని తెలిపారు. గ్రామపంచాయతీలో అనుమతుల జారీ ప్రక్రియ నిబంధనల మేరకు జరుగుతున్నదా అనే అంశాన్ని కూడా పరిశీలించినట్లు వెల్లడించారు.ఇదే సమయంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యుల బృందం సబ్ కలెక్టర్‌ను కలిసి ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు వాస్తవాలకు విరుద్ధమని పేర్కొంటూ తమ వాదనలు వినిపించింది. ఇంటి నిర్మాణ అనుమతుల ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారమే నిర్వహించబడిందని, అందుకు సంబంధించిన ఆధారాలను అధికారులకు సమర్పించినట్లు తెలిపింది.అలాగే గ్రామంలో అనుమతులు లేకుండానే ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు కేటాయించడం, సంబంధిత అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై కూడా సమగ్ర విచారణ జరపాలని వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. ఈ అంశాలపై త్వరలోనే ప్రజావాణిలో ప్రత్యేక ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ విచారణలో డీపీఓ మల్లారెడ్డి, డీఎల్పీఓ అనిత, ఎంపీడీఓ సౌమ్యశ్రీ, ఎంపీవో మహేందర్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్



**బెజ్జంకి,జూన్ 11 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన బోనగం కనుకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,ఆయన కుటుంబ సభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు.మృతుని కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, మాజీ టెంపుల్ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, బోనగం రమేష్, ఇష్కిల్ల ఐలయ్య, ఆడుకుని నర్సింగరావు, బోనగం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 3వ ఏషియన్ ఆత్యా-పత్యా చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకాలు సాధించిన క్రీడాకారులు రామావత్ ప్రకాష్,నేనావత్ బిందు గార్లకు సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్ అభినందనలు



**ప్రజావాణి జూన్ 11** పుల్కల్ మండలం భూటాన్‌లో ఈ నెల 7 నుంచి 9 వరకు నిర్వహించిన 3వ ఏషియన్ ఆత్యా-పత్యా చాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి స్వర్ణ పతకాలు సాధించిన రామావత్ ప్రకాష్, నేనావత్ బిందును సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలిచిన ఈ క్రీడాకారులు భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలుర విభాగంలో రామావత్ ప్రకాష్, బాలికల విభాగంలో నేనావత్ బిందు భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి స్వర్ణ పతకాలు సాధించడం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు.సంగారెడ్డి జిల్లా మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన ఈ క్రీడాకారులు తెలంగాణలో శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి గోల్డ్ మెడల్స్ సాధించడం విశేషమన్నారు. వారి విజయంతో క్రీడా వర్గాలు, విద్యార్థులు, తెలంగాణ ప్రజలు, దేశ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు దినేష్ నాయక్‌తో పాటు అజయ్, హరీ, కిరణ్, ప్రవీణ్, తుకారం, సురేష్, విష్ణు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్యా కేంద్రం ద్వారా పీజీ కోర్సుల దరఖాస్తుల ఆహ్వానం.






**చిత్తూరు మే 11 ప్రజావాణి:** డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సువర్ణావకాశం కల్పిస్తోంది. ఈ సందర్భంగా చిత్తూరు నందు ఎస్వి స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, పీజీ నోటిఫికేషన్ విధానాన్ని తెలియజేస్తూ ఉన్నత చదువులు అభ్యసించాలని చూస్తున్న విద్యార్థులు, భవిష్యత్తులో రాణించాలని చూస్తున్న వారికోసం.. పై పదవులకు కొనసాగాలని చూస్తున్న ఉద్యోగస్తులు, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉందని, తెలియజేశారు. 2026 - 27 అకాడమిక్ సంబంధించి ఆచార్య నాగార్జున యూనివర్సిటీకీ ప్రభుత్వం అప్పగించింది. నోటిఫికేషన్ ద్వారా కోర్సుల వివరాలు ఎంఎస్సీ బాటని, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, స్టాటిటిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంకాం అకౌంటెన్సీ, బ్యాంకింగ్, ఎంఏ ఇంగ్లీష్,తెలుగు, హిందీ, సాంస్క్రిట్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ,హ్యూమన్,రిసోర్స్ మేనేజ్మెంట్, ఎమ్మెస్ డబ్ల్యూ, తదితర కోర్సులు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎస్ వి స్టడీ సెంటర్ కార్యాలయము చిత్తూరు నందు నిర్వహిస్తున్నామని తెలిపారు. పీజీ కోర్సులకు దరఖాస్తు చేసుకునేవారు మరిన్ని వివరాలకు స్టడీ సెంటర్ చిత్తూరు ఫోన్ నెంబర్ 9177696071ను సంప్రదించి అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. దరఖాస్తుల సమయం కొద్ది రోజులు మాత్రమే కలదని ఈ సందర్భంగా తెలిపారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 11( ప్రజావాణి)** లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (11.06.2026) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వావి ంవారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహ సరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## కల్తీ విత్తన విక్రేతలపై ఉక్కుపాదం మోపాలి: సంఘం రమేష్



**చెన్నారావుపేట జూన్ 11 ప్రజావాణి** వర్షాకాలం ప్రారంభమైనందున రైతులు కల్తీ విత్తనాలు, నకిలీ ఎరువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్ కోరారు. నకిలీ విత్తనాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు పెట్టుబడులు కోల్పోయి నష్టపోతున్నారని, కల్తీ వ్యాపారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.?వ్యవసాయ అధికారులు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై సీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేయాలన్నారు.?రైతులు విత్తనాలు కొనేటప్పుడు రశీదుతో పాటు ప్యాకెట్లపై లాట్ నెంబర్, గడువు తేదీ, అధికారిక ట్యాగ్స్ ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని సూచించారు.?కల్తీ వల్ల పంట నష్టం వాటిల్తే రైతులు వెంటనే వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలని, బాధితులకు మానవ హక్కుల కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.?అన్నదాతల జీవితాలతో ఆడుకునే నకిలీల నియంత్రణకు ప్రభుత్వం ఉక్కుపాదం మోపి, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చూడాలని ఆయన కోరారు.

## గువ్వల రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు





**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 11**తెలుగుదేశం పార్టీ చౌడేపల్లి మండల అధ్యక్షులు, యువనాయకులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) జన్మదిన వేడుకలు గురువారం చౌడేపల్లి బస్టాండ్ ప్రాంగణంలో అభిమానులు, పార్టీ నాయకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా బస్టాండ్ ప్రాంతం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా అభిమానులు భారీ కటౌట్‌ను ఏర్పాటు చేసి, వాయిద్యాల నడుమ భాణాసంచా పేల్చి సంబరాలు జరిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పలు సేవా కార్యక్రమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ గువ్వల రామకృష్ణ రెడ్డి అందించిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరువలేరని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ గువ్వల రమేష్ రెడ్డి ప్రజా సేవలో ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజల మన్ననలు పొందుతున్న రమేష్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జంపాల శ్రీనివాసులు నాయుడు, విజయ్ భాస్కర్ రెడ్డి, చంద్రమౌళి, గిరిరాజు, బోయకొండ సుబ్బు, సుబ్రమణ్యం రాజు, అర్జున్ రాయల్, మణి సింగ్, మునివెంకటప్ప, మణిరాజు, కుమార్ రెడ్డి, రాధాకృష్ణ, బాలకృష్ణ, ఎస్ఎండీ ఘనీ, చిన్నరెడ్డెప్ప, శంకర, ప్రభాకర, చిన్ని కృష్ణ, షావలి తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శివరాం మొసళ్ల అభయారణ్యంలో 'వనదర్శిని' కార్యక్రమం

- ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
- అటవీ రేంజ్ అధికారి వినయ్ నాయక్



**మంథని నియోజక వర్గం, జూన్ 11, ప్రజావాణి:**పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న 'ఎన్విరాన్‌మెంట్ థీమ్ ప్రోగ్రామ్స్'లో భాగంగా గురువారం శివరాం మొసళ్ల అభయారణ్యంలో 'వనదర్శిని' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ మాట్లాడుతూ.. ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో భాగంగా మంథని జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 42 మంది విద్యార్థినులను పి.ఇ.టి శ్రీనివాస్, ఇద్దరు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఖానాపూర్ బ్లాక్-268 పరిధిలోని శివరాం మొసళ్ల అభయారణ్యాన్ని సందర్శింపజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత, వన్యప్రాణుల సంరక్షణ అవసరం, పర్యావరణ సమతుల్యతలో అడవులు పోషిస్తున్న కీలక పాత్రపై అటవీ శాఖ అధికారులు, సిబ్బంది వివరించారు. ప్రకృతిని చిన్నతనం నుంచే ప్రేమించాలని, అడవుల సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విద్యార్థులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించి, వన్యప్రాణుల సంరక్షణ పట్ల బాధ్యతాయుత దృక్పథాన్ని పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓ టి. సతీష్ కుమార్, ఖానాపూర్ సర్పంచ్ ఎస్. అరుణ, వార్డు సభ్యులు జె. తిరుపతి, జి. కొమురయ్య, పి. దేవదాస్, ఎఫ్ఎస్ఓలు ఎం. నర్సయ్య, హెచ్. మంగిలాల్, రహమతుల్లా, ఎండీ. అమీరుద్దీన్, ఎస్.కె. నహీదా పర్వీన్, ఎం. శ్రీకాంత్, ఏ. మాధురి, పి. రజిత, మేహరాజ్, ఎస్. ప్రదీప్, అక్తర్ పాషా, టి. రామ్ సింగ్ తదితర అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్బావ దినోత్సవ సందర్భంగా గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమం

- మాదిగ విద్యార్థులు వర్గీకరణ ఫలాలు అందిపుచ్చుకోవాలి
- ప్రతి గ్రామంలో గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమం కొండపల్లి ఆంజనేయులు మాదిగ





**చిలుకూరు జూన్11(ప్రజావాణి):**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ ఆధ్వర్యంలో చిలుకూరు మండల కేంద్రం జె. జె. ఆర్ కాలనీ లో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎం జె ఎఫ్ అనుబంధ సంఘాల మండల సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమనికి అతిథులుగా చిలుకూరు మండల ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ లు పాల్గొని మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో వున్న మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ప్రతి గ్రామంలో నిర్మాణం చేసుకొని జూలై 7న తేదీన జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామాలలో పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో చేపట్టాలని అన్నారు. మే 25 నుండి జులై 5 వరకు కొనసాగే గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమం సందర్భంగా ప్రతి గ్రామాలలో జాతిని సంఘటితం చేస్తూ ప్రచారాలలో పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతిని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు మేరిగా రామారావు, ఎం ఎస్ పి మండల నాయకులు ముదిగొండ బాలు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జిల్లా శ్రీను, మల్లె పంగు చిరంజీవి,కందుకూరి వెంకటేశ్వర్లు, కందుకూరి పెద్ద వెంకటేశ్వర్లు, ముదిగొండ గురవయ్య, సిద్దెల రాములు, కందుకూరి వీరయ్య, కందాల లచ్చయ్య, విద్యార్థులు ముదిగొండ ఉదయ్, నందిగామ తిరుపయ్య, ముదిగొండ అంజి, కందుకూరి అంజి,నందిపాటి వినోద్,ముదిగొండ సతీష్, కందుకూరు అఖిల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 11:**కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య (కమర్షియల్) గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పెద్దపల్లి బస్టాండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు వివిధ డిమాండ్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.
అనంతరం ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సామాన్యులు, మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం మోపుతూ పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్ ధరలను అడ్డూఅదుపు లేకుండా పెంచుతోందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు అనుకూలంగా ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలు, అదనపు సెస్సుల ద్వారా ప్రజలపై భారాన్ని మోపుతోందని ఆరోపించారు. ఇంధన ధరల పెరుగుదల కారణంగా రవాణా వ్యయాలు అధికమై, కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని తెలిపారు. దీంతో సామాన్య ప్రజల జీవన వ్యయం మరింత భారంగా మారిందన్నారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరల పెంపుతో హోటల్ రంగ నిర్వాహకులు, క్యాటరింగ్ వ్యాపారులు, చిన్న తరహా ఆహార విక్రేతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితి చిన్న వ్యాపారాల మనుగడకే ప్రమాదంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలపై విధిస్తున్న ఎక్సైజ్ సుంకాలు, అదనపు సెస్సులను వెంటనే రద్దు చేయాలని, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను గణనీయంగా తగ్గించి చిన్న వ్యాపారులను, హోటల్ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంధన ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చి ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తన మొండివైఖరిని వీడి ధరలను తగ్గించకపోతే, ప్రజా సంక్షేమం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను, కార్మిక వర్గాలను సమీకరించి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్, సీపెల్లి రవీందర్, జి. జ్యోతి, మండల కమిటీ సభ్యులు మోదంపల్లి శ్రావణ్, ఆదికృష్ణ, కుమ్మరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్‌ఏ అవగాహన శిక్షణ సదస్సు...

- హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.. భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి.. రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్.
- సచిన్ సావంత్..బసవ రాజు సారయ్య.. బండ్రు శోభారాణి.
- పాల్గొన్న ఎంపీ చామల.. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 11**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బీఎల్ఏల అవగాహన , శిక్షణ సదస్సు కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతా వరణంలో ఘనంగా నిర్వ హించబడింది. యాదాద్రి భువనగిరి డీసీసీ అధ్యక్షులు , ఆలేరు శాసన సభ్యులు , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో గురువారం రోజు ఈ శిక్షణా శిబిరం నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సచిన్ సావంత్ , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ , మాజీ మంత్రి బసవరాజు సారయ్య , రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి , ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో బూత్ స్థాయి ఏజెంట్ల బిఎల్ఏ ల పాత్ర అత్యంత కీలక మైనదని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీని మరింత ముందుకు తీసు కెళ్లడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో , బాధ్యతా యుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ సదస్సులో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి , మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి , నియోజక వర్గ పరిధిలోని వివిధ మున్సిపాలిటీల చైర్మన్లు , వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మున్సిపల్ కౌన్సిలర్లు , ప్రజా ప్రతినిధులు , పార్టీ ముఖ్య నాయకులు , పెద్ద సంఖ్యలో బీఎల్ఏలు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఉప సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా బండి హరీష్



**చెన్నారావుపేట జూన్ 11 ప్రజావాణి** చెన్నారావుపేట మండల ఉప సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా అమీనాబాద్ ఉప సర్పంచ్ బండి హరీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు దండా నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం. అన్వేష్, ప్రధాన కార్యదర్శిగా ఎం. బాబు, అధికార ప్రతినిధిగా కె. రజిత, కోశాధికారిగా డి. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సి. మధుకర్, ఎల్. సారంగం, సహాయ కార్యదర్శులుగా బి. రవి, బి. హరీష్, బి. బిక్షపతి, డి. కవితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, బోడ సంపత్, మండలంలోని వివిధ గ్రామాల ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన

- ఏసీపీ జి. కృష్ణ
- బాధితుల పట్ల మృదువుగా వ్యవహరిస్తూ కౌన్సిలింగ్ ద్వారా సమస్యలు పరిష్కరించాలి : ఏసీపీ
- 506 పిటిషన్లను విజయవంతంగా పరిష్కరించిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 11:**పెద్దపల్లి సహాయ పోలీస్ కమిషనర్ (ఏసీపీ) జి. కృష్ణ గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసు ఫైళ్లు, పరిపాలనా నిర్వహణకు సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మహిళా పోలీస్ స్టేషన్ సీఐ రమేష్ బాబు, ఎస్ఐ ఏ. రాజమణి తదితర సిబ్బందితో సమావేశమై స్టేషన్ పనితీరు, కేసుల పరిష్కార విధానం, ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ జి. కృష్ణ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల సిబ్బంది బాధ్యతాయుతంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. కుటుంబ కలహాలు, దాంపత్య సమస్యలతో వచ్చే భార్యాభర్తలకు సరైన కౌన్సిలింగ్ నిర్వహించి, పరస్పర అవగాహనతో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళా పోలీస్ స్టేషన్‌కు కేసులు వస్తున్నందున బాధితుల సమస్యలను పూర్తిగా విని, సహనంతో వ్యవహరిస్తూ న్యాయమైన పరిష్కారం అందించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. మహిళా పోలీస్ స్టేషన్‌కు ఇప్పటివరకు వచ్చిన 506 పిటిషన్లను సమర్థవంతంగా విచారించి పరిష్కరించినందుకు సీఐ రమేష్ బాబు, ఎస్ఐ ఏ. రాజమణి మరియు మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఏసీపీ జి. కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ఇదే ఉత్సాహంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# పలాస కేంద్రంగా నకిలీ ఆహార తనిఖీ అధికారులు ?

- జిల్లా ఫుడ్ ఇన్స్ పెక్టర్ కనుసన్నల్లో ఆర్థిక అవినీతి జరుగుతుంది.
- పలాస డివిజన్ లో ఫుడ్ ఇన్స్ పెక్టర్ పేరుతో నకిలీ ఆఫీసరులు దందా నడుస్తుంది










**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ ఆహార తనిఖీ అధికారులు జాడ లేకుండా పోయింది అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. నిజానికి ఫుడ్ ఇన్స్ పెక్టర్ గా పనిచేస్తున్న ఆఫీసర్ ఆదేశాలు మేరకు పలాస డివిజన్లు ఉన్న హోటల్స్ లో నీ వంట కాలు పై తనిఖీలు చేయాల్సిన ఫుడ్ ఇన్స్ పెక్టర్ ఆఫీసు ర్ కనిపించకుండానే వసూళ్లు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. ఇక్కడ హోటల్స్ లో అపరిశుభ్రత నాణ్యత లేని వంట కాలు వల్ల బోజన ప్రియులు అనారోగ్యాలు పాలవుతున్నారు . నిజానికి నెలకు ఒకసారి అయినా హోటల్స్ లో నీ వంటకాలు పై ఫుడ్ ఇన్స్ పెక్టర్ చర్యలు లేక పోవడము వల్ల నకిలీ ఫుడ్ ఇన్స్ పెక్టర్ పేరుతో అర్ధక దందా సాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి.. ఇప్పటి కైన ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని వాస్తవాలను వెలుగులోకి తేవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు..

# మాజీ అధ్యక్షుడు రికవరీ నిర్లక్ష్యం పై మత్స్యశాఖ ఏడికి ఫిర్యాదు...!


- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పట్టించుకోని మత్స్యశాఖ జిల్లా అధికారి...?
- ఖమ్మం జిల్లాలో ఆ చెరువుకు ప్రభుత్వ నిబంధనలు వర్తించవా..?
- గడువు ముగిసినప్పటికీ.. చేపలు వేట కొనసాగిస్తున్న కాంట్రాక్టర్
- మాజీ అధ్యక్షుడు సభ్యత్వం రద్దుకు పాలకవర్గం తీర్మానం..?
- మత్స్య శాఖ నోటీసులకు స్పందన ఉండదు.. సంఘం నోటీసులకు అంతకంటే "లెక్క" ఉండదా...!



## పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో కీలక పరిణామం...!

- పందిళ్ళపల్లి బొప్పారం గ్రామాల మత్స్యకారుల సర్వసభ్య సమావేశం
- సంఘం పరిధిలో కుంటలపై పట్టు వీడని మత్స్యకారులు
- కొనసాగుతున్న ప్రతిస్తంభన.. పట్టించుకోని జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు...?

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** :ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి గత ఆరు నెలలుగా మత్స్యకారులు మెజార్టీ ప్రకారం వ్యవహరిస్తూ ఈ ఏడాది నుండి కాంట్రాక్టర్లు చేపల చెరువు లీజుకి ఇచ్చేది లేదంటూ మరియు పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ పరిధిలో ఉన్న పెద్ద చెరువుతోపాటు ఊరకుంట మరో రెండు కుంట లు ప్రభుత్వ రికార్డులు ఆదేశాల ప్రకారం విలీనం అయిన నేపథ్యంలో పందిళ్ళపల్లి బొప్పారం గ్రామాలకు చెందిన మత్స్యకారులు హక్కుల కోసం జిల్లా స్థాయి అధికారులను పలుమార్లు కలిసి వినతి పత్రాలు సమర్పించారని తెలిసింది. సొసైటీలోని కొందరు ఊరకుంట తో పాటు కొన్ని కుంటలను తమ కబంధహస్తాలలో బందీగా చేసి కొన్ని సంవత్సరాలుగా మత్స్యకారులకు ప్రధానంగా పందిళ్ళపల్లి బొప్పారం గ్రామాలకు చెందిన మత్స్యకారులకు అన్యాయం చేస్తున్నారని గత సంవత్సరం నుండి జిల్లా రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదులు అందుతున్నప్పటికీ నేటికీ జిల్లా మత్స్యశాఖ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం విశేషం. దీంతో మంగళవారం మరో మారు పందిళ్ళపల్లి బొప్పారం మత్స్యకారులు పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు ఆమోదించినట్లు తెలిసింది. ఇప్పటికైనా జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు ప్రభుత్వం స్పందించి పందిళ్ళపల్లి బొప్పారం మత్స్యకారులకు న్యాయం చేయాలని పలువురు జిల్లా మత్స్యకారులు కోరుతున్నారు.







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ వ్యాప్తంగా మత్స్య సొసైటీలలో కాంట్రాక్టర్ వ్యవస్థ లేనప్పటికీ ఖమ్మం జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టర్ వ్యవస్థను జిల్లా మత్స్య శాఖ అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడం పట్ల అనుమానాలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చే ఉచిత చేప పిల్లలను ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 216 మత్స్య సొసైటీలు చెరువుల్లో రిజర్వాయర్లలో కుంటల్లో వదులుకొని జీవనోపాధి పొందేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న నేపథ్యం. అయినప్పటికీ అవినీతి అక్రమాలకు పాల్పడే కొన్ని పాలకవర్గాల నిర్వాకం అధికారుల అవినీతితో ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతున్నప్పటికీ పెద్దగా చలనం లేకపోవడం ఖమ్మం జిల్లాలో సంచలనం కలిగిస్తోంది. ప్రధానంగా ఖమ్మం జిల్లాలో ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి తెలంగాణ రాష్ట్రం వరకు దళారీ వ్యవస్థ చెరువుల్లో కుంటల్లో రాజ్యమేలుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్న పాపాన పోలేదని పలువురు జిల్లా మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో గత సంవత్సరం నుండి అవినీతి అక్రమాలు తోపాటు మాజీ అధ్యక్షుడు మత్స్యకారుల నుండి సుమారు 3 లక్షల 60 వేల రూపాయలు వసూలు చేసి దుర్వినియోగం చేసినట్లు సాక్షాత్తు నాటి మత్స్య శాఖ సహాయ సంచాలకులు ధ్రువీకరించి ఆ మేరకు తగు చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసిన విషయం ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠకులకు అధికార యంత్రాంగాలకు తెలిసిందే. కాగా నాటి జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు రెండు దశల్లో విచారణ చేసి రెండు నోటీసులు మాజీ అధ్యక్షుడికి పంపించినప్పటికీ స్పందించలేదనేది బహిరంగ రహస్యమే అయినప్పటికీ నేటి వరకు నిధుల దుర్వినియోగంపై సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక పలు అనుమానాలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ పరిధిలో పెద్ద చెరువుతోపాటు ఊరకుంట మరో రెండు కుంటలు ఉన్నట్లు నాటి మత్స్య శాఖ సహాయ సంచాలకులు ధ్రువీకరిస్తూ మే 20వ తేదీన సర్వసభ్య సమావేశంలో ప్రకటించారు. అయినప్పటికీ జిల్లా కార్యాలయంలోని కొందరు అధికారుల అండదండలతో సదరు మత్స్యకారుడు కాంట్రాక్టర్ గా అవతారమెత్తి గత ఐదు సంవత్సరాలు నుండి చేపల చెరువును లీజుకు తీసుకోని మత్స్యకారులకు మొండి చేయి చూపిస్తున్నట్లు స్థానిక మత్స్యకారులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిసింది. మాజీ అధ్యక్షులు సమీప బంధువులు కాంట్రాక్టర్గా అవతారమెత్తి పందిళ్ళపల్లి బొప్పారం మత్స్యకారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు గత సంవత్సరం నుండి వినిపిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులకు తెలిసినప్పటికీ నేటి వరకు చర్యలు తీసుకోకపోవడం విశేషం. కాగా గత ఆగస్టులో నూతన సభ్యత్వాలు పొందిన 50 మందికి కూడా సమాచారం లేకుండా లోపాయికారిగా చనిపోయిన వారి సంతకాలను ఫోర్జరీ చేసి చెరువును లీజు కి తీసుకున్నట్లు సమాచారం. ఇటీవల పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో పాలకవర్గం రెండు సర్వసభ్య సమావేశాలు నిర్వహించి మాజీ అధ్యక్షుడు రికవరీ కి మరియు దళారీ లేకుండా చేపల పిల్లలను వదులుకునేందుకు మూడు వంతుల మెజార్టీతో తీర్మానాలు ఆమోదించి మత్స్యశాఖ జిల్లా సంచాలకులకు అందించినట్లు అధ్యక్ష కార్యదర్శులు ఒక ప్రకటనలో తెలిపారు. గత మంగళవారం స్థానిక పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పందిళ్ళపల్లి బొప్పారం గ్రామాలకు చెందిన మత్స్యకారులు సమావేశం ఏర్పాటు చేసి మాజీ అధ్యక్షుడు రికవరీ నోటీసులు తీసుకునే చర్యల గురించి (సభ్యత్వం తొలగించే) తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించి గురువారం మత్స్య శాఖ సహాయ సంచాలకులు కార్యాలయంలో అందించినట్లు తెలిసింది. ఇప్పటికైనా జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో దళారీ అనుసరిస్తున్న తీరు మాజీ అధ్యక్షుడు రికవరీపై దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకోవాలని సింగారపు వీరభద్రం తూటిపల్లి వీరభద్రం లింగం నాగేశ్వరరావు సింగారపు వీరమల్లు ఒక ప్రకటనలో కోరారు.

# భారత ప్రధానిగా అరుదైన రికార్డు మోడీ

- బోడుప్పల్ బంగారు మైసమ్మ ఆలయంలో బిజెపి నేతల ప్రత్యేక పూజలు
- నరేంద్ర మోడీ నాయకత్వంలో విశ్వ గురువుగా ఎదిగిన భారత్
- బోడుప్పల్ ఈస్ట్ బీజేపీ ప్రధాన కార్యదర్శి తుప్పత్ ఆనంద్





**మేడిపల్లి జూన్ 11( మన ప్రజావాణి)** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశ ప్రధానమంత్రిగా అత్యధిక రోజులు నిరంతరాయంగా సేవలందించి చారిత్రాత్మక విజయాన్ని సాధించిన సందర్భంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్ బిజెపి నేతల ఆధ్వర్యంలో బోడుప్పల్ శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుప్పత్ ఆనంద్ మాట్లాడుతూ మే 26,2014 రోజున భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోడీ జూన్ 11,26 వరకు 4,400 రోజులు సుదీర్ఘ కాలం భారతదేశ ప్రధానిగా పనిచేసి చరిత్ర సృష్టించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ భారతదేశం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి పదంలో పయనించాలని ఆకాంక్షిస్తూ మరోసారి ప్రధానిగా నరేంద్ర మోడీని గెలిపించేందుకు భారత పౌరులు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు పద్మ ,సీనియర్ నాయకులు అంజి రెడ్డి,మధుసూదన్ రెడ్డి,విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంకి విశేష స్పందన 120 మందికి పరీక్షలు

- 21 మంది కంటి శస్త్రచికిత్సకు ఎంపిక



**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 11**మండల కేంద్రమైన చౌడేపల్లి సంతగేటు వద్ద గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా అంధుల సంక్షేమ శాఖ మరియు తిరుపతి అరవింద కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 120 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తెలిపారు. శిబిరంలో పాల్గొన్న వైద్య నిపుణులు రోగులకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించి, వివిధ కంటి సంబంధిత సమస్యలను గుర్తించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. పరీక్షల అనంతరం 21 మందిని కంటి శస్త్రచికిత్స కోసం ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు. శస్త్రచికిత్సకు ఎంపికైన వారికి తిరుపతిలోని అరవింద కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వారికి ఉచిత రవాణా, భోజనం, వసతి సదుపాయాలు కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అరవింద కంటి ఆసుపత్రి వైద్య బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రోగులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ ను చుట్టిన పిచ్చి మొక్కలు



**టేక్మాల్ జూన్ 11 మన ప్రజావాణి** టేక్మల్ మండలం కుసంగి గ్రామంలో ఉన్న రెండవ వార్డ్ బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు తీగలు దట్టంగా అల్లుకున్నాయి దీంతో ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు కరెంటు స్తంభం పైకి అల్లుకున్న చెట్ల తీగల ద్వారా విద్యుత్ ప్రహారం జరిగిన ఆశ్చర్యపోనవసరం లేదు ఈ ప్రదేశంలో స్థానికులు ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు తీగలు పెరగడం వల్ల షార్ట్ సర్క్యూట్ విద్యుత్ అంతరాయాలు మరియు అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది వెంటనే విద్యుత్ శాఖ అధికారులు లేదా లైన్మెన్ పిచ్చి మొక్కలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు

# ఖమ్మం జిల్లా నూతన మత్స్యశాఖ ఏడీగా మల్లేశం బాధ్యతలు.

- నూతన ఏడీ మల్లేశంకు ఘన సన్మానం.
- మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్ష.
- పలు మండలాల చైర్మన్ల శుభాకాంక్షలు
- ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి:మల్లేశం



**తిరుమలాయపాలెం, ప్రజావాణి, జూన్ 11:**ఖమ్మం జిల్లా మత్స్యశాఖ నూతన అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)గా మల్లేశం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు మండలాల మత్స్య సహకార సంఘాల చైర్మన్లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం, మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ నూతన ఏడీ మల్లేశంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అడక్ కమిటీ చైర్మన్ మామిడి వెంకటేశ్వర్లు, జిల్లా యువజన విభాగం చైర్మన్ కృష్ణ ముదిరాజ్‌తో పాటు పలు మండలాల మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. నూతన బాధ్యతల సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# అన్నాడి మల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన

- మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్



**బెజ్జంకి, జూన్ 11(ప్రజావాణి)**సీపీఐ సీనియర్ నాయకులు, రైతు సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు అన్నాడి మల్లారెడ్డి మృతి పట్ల మానకొండూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అన్నాడి మల్లారెడ్డి ప్రజా ఉద్యమాలు, రైతాంగ సమస్యల పరిష్కారంలో చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొరివి మల్లేశం, రాజిరెడ్డి, లింగారెడ్డి, శేఖర్ బాబు, మహేష్, వెంకటేష్, శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాస్, పవన్ ఆంజనేయులు, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

- ప్రభుత్వం ఫీజు నియంత్రణ కమిషన్ ఏర్పాటు చేయాలి
- ఎస్సీ విద్యార్థి సంఘం డిమాండ్
- రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్, వెలిశాల శ్యామ్



**తొర్రూర్,జూన్ 11(ప్రజావాణి)** పట్టణ కేంద్రంలో ఎస్సీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎస్సి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్, రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపార వస్తువుగా మార్చుకొని అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని ఈ వసూళ్లపై ప్రభుత్వ అధికారులు మౌనం వహిస్తున్నారని అన్నారు. ఫీజు నియంత్రణపై అధికారులు చర్యలు తీసుకోలేకపోవడం వల్ల ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ చేస్తున్నారని పాఠ్యపుస్తకాల పేరుతో నోట్ బుక్స్ పాఠశాలలోనే అమ్ముతూ వ్యాపార దందా చేస్తున్నారు.ఈ ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రయివేట్ పాఠశాలపై ఫీజు నియంత్రణ కమిషన్ ఏర్పాటు చేసి నిర్దిష్టమైన ఫీజు మెనూ పెట్టాలని కోరారు.పాఠశాలలో పుస్తకాలు, నోట్ బుక్స్ స్టేషనరీ అమ్మకాలను పూర్తిగా అరికట్టాలని పాఠశాలలను పుస్తకాలు అమ్మే పాఠశాలలను వెంటనే సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, శ్రీనివాస్, నవీన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# అమినాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**చెన్నారావుపేట జూన్ 11 ప్రజావాణి** మండలంలోని అమినాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం ఇంప్రూవ్‌మెంట్‌లో ఉత్తమ మార్కులు సాధించారు. బైపీసీలో ఎస్. లక్ష్మీ గణేష్ 434 మార్కులు, ఎంపీసీలో ఎం. వినయ్ 458, బి. నవీన్ 455, ఎమ్. స్రవంతి 440 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో ఎ. హారిక 337 మార్కులతో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ చిట్టె జ్యోతి, అధ్యాపక బృందం ఘనంగా అభినందించారు.

# భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి బోనాలు





**రాయికల్; జూన్ 11 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.గత సంవత్సరం పోచమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన చేసిన అనంతరం ఈ సంవత్సరం మొదటి బోనాల పండుగను గ్రామ మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఇంటింటి నుండి మహిళలు బోనాలు నెత్తిమీద ఎత్తుకొని ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు.డప్పు చప్పుళ్ళు, పోతరాజుల విన్యాసాల మధ్య పూజలతో గ్రామమంతా జాతర శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ వనిత రమేష్ నాయక్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.గ్రామస్తులు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అందజేసిన జమ్మికుంట పోలీసులు పట్టణ సీఐ



**జమ్మికుంట జూన్ 11 (ప్రజావాణి)**జమ్మికుంట పోలీస్ స్టేషన్ లోలింగాల రమేష్ తండ్రి భద్రయ్య సాలవాడ జమ్మికుంట నివాసి తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారుదీనిపై జమ్మికుంట పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను గుర్తించి రికవరీ చేశారు అనంతరం పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బాధితుడైన లింగాల రమేష్‌కు తిరిగి అప్పగించారుబాధితుడు జమ్మికుంట పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు

# పల్లెర్ల యాదమ్మ మృతికి సీపీఎం జిల్లా కమిటీ తరఫున సంతాపం

- సీపీఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 11**సీపీఎం భువనగిరి మండల కార్యదర్శి చీమలకొండూరు గ్రామ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య తల్లి పల్లెర్ల యాదమ్మ అకాల మృతికి సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరఫున సంతాపాన్ని ప్రకటిస్తుమని సీపీఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ తెలిపారు.గురువారం రోజు భువనగిరి మండల పరిధిలోని చీమలకొండూరు గ్రామంలో మృతి చెందిన పల్లెర్ల యాదమ్మ పార్థివ దేహానికి జిల్లా , గ్రామ నాయకత్వం తో కలిసి జహంగీర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద



కుటుంబానికి చెందిన యాదమ్మ తమ కుమారు లైన అంజయ్య , భాస్కర్ లను , కుటుంబ సభ్యులు దోపిడికి వ్యతిరేకంగా, పేదల సమస్యలు పరిష్కారం కావాలని ఎర్ర జెండా నాయకత్వంలో సీపీఎం పార్టీలో తమ పిల్లలు,కుటుంబ సభ్యులు పని చెయ్యడానికి మంచి సహకారం అందించినదని వారి అకాల మృతి ఆ కుటుంబానికి తీరని లోటని తెలిపారు. ఈ కార్య క్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ మడుగు నర్సింహ్మ , జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు , సీపీఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , బి.ఆర్.ఎస్ భువనగిరి మండల అధ్యక్షులు , తోక్కాపురం గ్రామ సర్పంచ్ జనగాం పాండు , సీపీఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి , దయ్యాల నర్సింహ , మండల కమిటీ సభ్యులు చీమలకొండూరు గ్రామ గ్రామ శాఖ కార్యదర్శి బొడ ఆంజనేయులు , చీమలకొండూరు గ్రామ పార్టీ సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలాస జంట పట్టణాల్లో డ్రగ్ అండ్ కంట్రోల్ అధికారులు మౌనం ఎందకో?

- పెరుగుతున్న మెడికల్ షాపులు
- ఎన్ని మెడికల్ షాపులకు అనుమతులు ఉన్నాయి..

**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస జంట పట్టణాల్లోనీ మెడికల్ షాపుల్లో నిబంధనలు పాటించకుండా మందులు అమ్మకాలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. కొన్న మందులకు బిల్లులు ఇవ్వడం లేదు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్లు చీటి ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు విక్రయిస్తున్నారు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. నిజానికి ఇక్కడ మందులు షాపులు నిబంధనలు పాటించడం లేదన్న విమర్శలు ఉన్నా అసలు నిజాలు వెలుగులోకి రావడం లేదు. కనీస మెడికల్ పరిజ్ఞానం లేకుండా మందులు షాపులు ఇక్కడ ఏర్పాటు చేస్తూ సామాన్య , మద్యతరగతి ప్రజలు కు మేలు జరిగేందుకు ఆస్కారం ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..
పలాస మున్సిపాలిటీ లో మెడికల్ సిండికేట్ గా మారి పోయారు.



పలాస ప్రజావాణి వరుస కథనాలు మెడికల్ షాపుల్లో అవినీతి పై వివరాలు తో వెలుగులోకి తేవడం విషయం తెలిసిందే.. దీనికి సంబంధించి న అధికారులు తనిఖీలు చేయడము చేసి ఇక్కడి ప్రజలు వద్ద చర్చ జరుగుతుంది.
పలాస జంట పట్టణాల్లోనీ మెడికల్ షాపులు యజమానులు




అంతా ఓ ప్రజా ప్రతినిధికు కలిసిడ్రగ్ అండ మెడికల్ అధికారులు తమపై చర్యలు తీసుకోకూడదని ఆ పెద్ద మనుష్ని కలిసినట్లు సమాచారము.. ఇప్పటి కైన ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని పలాస జంట పట్టణాల్లో మెడికల్ షాపుల్లో. మందులు అమ్మకాలు పై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు

# తమ హక్కుల సాధన కోసం వ్యవసాయ కార్మికులు ఉద్యమించాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య

**గరిడేపల్లి ప్రజావాణి జూన్11** తమ హక్కుల సాధనకై వ్యవసాయ కార్మికులు ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్యఅన్నారు. గురు వారం గరిడేపల్లి మండలం పొరుగోడు గ్రామంలో ఎం.బి. ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా మూడవ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న వ్యవసాయ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు రావడం లేదన్నారు. దేశానికి సంపద సృష్టిస్తూ ప్రజల ఆకలి తీరుస్తున్న వ్యవసాయ కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల వేతనాలు పెరగటం లేదన్నారు. అభివృద్ధి పేరుతో గ్రామీణ ప్రాంతాలలో యాంత్రికరణ వచ్చిన తర్వాత ఉపాధి కూలీలకు పని దొరకని పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయంపై ఆధారపడ్డ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ రంగంలో పని లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని అన్నారు. వలసల నివారణ కోసం యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం వి బి జి రామ్ జి పేరుతో తీసుకొచ్చిన నూతన ఉపాధి హామీ చట్టం వ్యవసాయ కార్మికులకు నష్టం కలిగించే విధంగా ఉందన్నారు. ఉపాధి కూలీలను ఉపాధి పనులకు దూరం చేసేందుకు ప్రభుత్వం రెండు పూటలా ఫోటో విధానాన్ని





తీసుకువచ్చిందని దీని మూలంగా ఫోటోలు పడక చాలామంది పని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేవైసీ పేరుతో అనేక జాబ్ కార్డులను తొలగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి 12000 ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు వాగ్దానం చేసిందని నేటికీ హామీని అమలు చేయలేదన్నారు. మహిళలకు 2500, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వంటి హామీ నేటికీ అమలు లేదన్నారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ?7500 పింఛన్ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాలలో ప్రభుత్వ భూమి ఉందని ప్రభుత్వానికి పేద వ్యవసాయ కార్మికుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే ప్రతి భూమి లేని కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున ఇవ్వవచ్చన్నారు. జిల్లా మహాసభల ప్రారంభ సూచికంగా సంఘం జెండాను జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు ఆవిష్కరించారు. సూర్యాపేట జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా కార్యకలాపాల రిపోర్టును సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు మహాసభలో కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా నాయకులు పులుసు సత్యం, జంపాల స్వరాజ్యం, కొదమగుండ్ల నగేష్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. మహాసభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు మట్టిపల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, రైతు సంఘం జిల్లా నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్, వట్టెపు సైదులు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు రావిరాల సుందరయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ జె.నరసింహారావు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సిరికొండ శ్రీను, పోసల బోయిన హుస్సేన్, సోమ పంగు జానయ్య, మిట్టపల్లి లక్ష్మి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కడెం కుమార్, నారసాని వెంకటేశ్వర్లు, గరిడేపల్లి మండల కార్యదర్శి దోసపాటి భిక్షం యానాల సోమయ్య సుందరయ్య వేమ గాని వెంకటేశ్వర్లు సుశీల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : మంత్రి సతీమణి పొన్నం మంజుల

**మన ప్రజావాణి ప్రతినిధి, చిగురుమామిడి:**మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్నం మంజుల అన్నారు.చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని జనవరిలో నిర్వహించిన రంగోలి పోటీల్లో పాల్గొన్న మహిళలకు గురువారం బహుమతులు అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం రాయితీతో కూడిన రుణాలను అందజేస్తోందని చెప్పారు.అలాగే మహిళలు ఐకేపీ సంఘాల ద్వారా పొదుపులు అలవాటు చేసుకుని వడ్డీ లేని రుణాలను వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తహసీల్దార్ ముద్దసాని రమేష్, సర్పంచ్ ఆకవరం భవాని, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్, సెర్ప్ ఏపీఎం రజిత, విజయలక్ష్మి, మండల సమాఖ్య సభ్యులు, సీసీలు, వీవోఏలు మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# మంత్రి సమక్షంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

- ఉప కాలువల పూర్తి, గోదాముల నిర్మాణం, రోడ్లకు నిధులు మంజూరు చేయాలి -- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి







**ప్రజావాణిదుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక నియోజకవర్గ రైతుల సంక్షేమం,సాగునీటి సమస్యలు, రోడ్ల నిర్మాణం, గోదాముల కొరత తదితర అంశాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి సమక్షంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను నిలదీశారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలం నగరం గ్రామంలోని రామలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి దుబ్బాక నియోజకవర్గానికి చెందిన 594 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ రైతులు పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టుల ప్రధాన కాలువల ద్వారా సాగునీరు అందుతున్నప్పటికీ, ఉప కాలువల పనులు ఇంకా పూర్తికాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని మంత్రులను కోరారు. ఎల్లారెడ్డిపేట ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేస్తే 17 గ్రామాలకు సాగునీరు అందుతుందని వివరించారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీటి విస్తీర్ణం పెరగడంతో వరి దిగుబడిలో దుబ్బాక రాష్ట్ర స్థాయిలో ముందంజలో నిలిచిందన్నారు. నియోజకవర్గంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతున్నప్పటికీ నిల్వ చేసుకునేందుకు సరిపడా గోదాములు లేవని, వెంటనే గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గతంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. దుబ్బాక నియోజకవర్గంలోని రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త రోడ్డు కూడా మంజూరు కాలేదని విమర్శించారు. హామ్ పథకం కింద కూడా ఎలాంటి రోడ్ల నిర్మాణాలకు అనుమతులు రాలేదన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కోసం 27 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్‌కు అప్పగించామని, వెంటనే పాఠశాల మంజూరు చేయాలని కోరారు. ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో దుబ్బాక పట్టణంలో వెజ్-నాన్ వెజ్ మార్కెట్, టౌన్ హాల్ నిర్మాణాల కోసం రూ. 9 కోట్లు మంజూరు చేయించగా, ప్రస్తుత ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని ఆరోపించారు. ఆ నిధులను తిరిగి మంజూరు చేయాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎమ్మెల్యే కోటా కింద పెండింగ్‌లో ఉన్న ఇళ్లను వెంటనే మంజూరు చేయాలని, ఇటీవల గాలివానల కారణంగా కూలిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇంధన పొదుపు కోసం కాన్వాయ్‌లను తగ్గించాలని పిలుపునిచ్చినప్పటికీ, మంత్రి వివేక్ వెంకటస్వామి వందలాది పోలీసు వాహనాలతో భారీ కాన్వాయ్‌లో కార్యక్రమానికి రావడం విచారకరమని ఎమ్మెల్యే చురకలంటించారు. ప్రధాని సూచనలను సైతం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం, అభివృద్ధి పనుల పూర్తి కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# హైనా దాడిలో లేగదూడ మృతి

- బాధిత రైతుకు పరిహారం అందించాలని తోటి రైతుల విజ్ఞప్తి



**చిగురుమామిడి (మన ప్రజావాణి ప్రతినిధి):** చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు మంద ఎల్లయ్యకు చెందిన లేగదూడ హైనా దాడిలో మృతి చెందింది. సుందరగిరి గ్రామ శివారులోని వ్యవసాయ పొలం వద్ద కట్టేసిన లేగదూడపై గురువారం తెల్లవారుజామున హైనా దాడి చేసి చంపినట్లు బాధిత రైతు ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అనంత రాములు మృతిచెందిన లేగదూడను పరిశీలించి రైతును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో హైనా సంచారం పెరుగుతున్న నేపథ్యంలో రైతులు పశువులను భద్రత కలిగిన షెడ్లలో ఉంచాలని సూచించారు. దాదాపు రూ. 15 వేల విలువైన రెండేళ్ల లేగదూడ మృతి చెందడంతో తాను తీవ్రంగా నష్టపోయానని రైతు ఎల్లయ్య వాపోయారు. ప్రభుత్వం స్పందించి తగిన పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ ఘటనపై స్పందించిన తోటి రైతులు బాధిత రైతుకు ప్రభుత్వం రూ. 20 వేల పరిహారం మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పొలాలు, చేలల్లో మద్యం సీసాలు వేయవద్దు

- దార మధు



**మంథని నియోజకవర్గం, జూన్ 11, ప్రజావాణి :** వ్యవసాయ పొలాలు, చేలల్లో మద్యం సేవించి ఖాళీ సీసాలను నిర్లక్ష్యంగా పడేయవద్దని జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పొలాల్లో పడేసిన గాజు సీసాలు పగిలి రైతులు, వ్యవసాయ కూలీల కాళ్లకు గాయాలు అయ్యే ప్రమాదం ఉందన్నారు. పంటల పనుల సమయంలో ఇలాంటి ఘటనలు తీవ్ర ఇబ్బందులకు దారితీస్తున్నాయని తెలిపారు. ఖాళీ సీసాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త సేకరణ కేంద్రాల్లో లేదా తగిన ప్రదేశాల్లో వేయాలని సూచించారు. ఈ సీసాలు పశువులకు కూడా ప్రమాదకరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. గ్రామాల పరిశుభ్రత, రైతుల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించి, రైతుల శ్రమను గౌరవిస్తూ పరిశుభ్రమైన వాతావరణ పరిరక్షణకు సహకరించాలని దార మధు కోరారు.

# సీలింగ్ భూమిని రక్షిస్తారా..? భక్షిస్తారా..?

- రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంపై పలు అనుమానాలు
- హైకోర్టులో నిర్మాణదారుడు రిట్ పిటిషన్
- ఈ నెల 15లోపు రెవెన్యూ అధికారులు కౌంటర్ దాఖలు చేసేనా?
- అధికారుల తీరుపై పలువురి స్థానికుల విస్మయం
- ఆక్రమణకు గురవుతున్న పర్వతాపూర్ సాలార్‌జంగ్ కంచె





**మేడిపల్లి, జూన్11(మన ప్రజావాణి)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలంలోని ప్రభుత్వ, సీలింగ్ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. వీటిని రక్షించాల్సిన రెవెన్యూ అధికారులే భక్షిస్తున్నారు. వీటిని కాపాడాలని ఎవరైనా ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా అక్రమార్కులకు సహకరిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇలాంటి ఘటనలతో మేడిపల్లి మండలంలోని స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే.. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్-10 పర్వతాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సాలార్‌జంగ్ కంచెలోని సర్వే నెంబర్ 10లో దాదాపు 17 ఎకరాలు, సర్వే నెంబర్ 11లో 15 ఎకరాల సీలింగ్ భూమి ఉన్నది. ఈ భూమికి ఆనుకుని ఉన్న పట్టా భూమి సర్వే నెంబర్లు 4, 12, 13, 14 పార్ట్‌లతో గతంలో శ్రీనివాస హిల్స్ కాలనీ లేఅవుట్ చేశారు. అయితే సీలింగ్ భూమిలోని కొంత భాగాన్ని ఆక్రమించి లేఅవుట్‌లో కలిపేసుకున్నారు. అంటే సీలింగ్ భూమిని ఆక్రమించి పక్కనే ఉన్న పట్టా భూమి సర్వే నెంబర్లతో కొన్ని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేశారు. అయితే దీనిపై గతంలో స్థానికులు ఆందోళన చేయడంతో రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టి ఇది సీలింగ్ ల్యాండ్‌గా గుర్తించారు. లోకేషన్‌లో ఉన్న భూమికి, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ భూమికి పొంతన లేదనే విషయాన్ని అధికారులు తేల్చి చెప్పారు. ఇందులో భాగంగా ఈ సిలింగ్ భూమిలో చేపట్టిన నిర్మాణాలను సైతం కూల్చివేశారు. కొత్తగా ఎటువంటి నిర్మాణాల చేపట్టకుండా గతంలో పనిచేసిన తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు అడ్డుకున్నారు. అయితే ఇటీవల ఇక్కడ పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. శ్రీనివాస హిల్స్ కాలనీలోని ప్లాట్ నెంబర్ 8 సీలింగ్ భూమిలో రెండు బిల్డింగ్‌లు ఇటీవల నిర్మిస్తుండగా వాటిని అడ్డుకోవాలని స్థానికులు ప్రారంభ దశలోనే ఫిర్యాదు చేశారు. అయినా వాటిని అడ్డుకోకుండా రెవెన్యూ అధికారులు నిర్మాణదారుడికే సహకరించారు. దీంతో రెండు బిల్డింగ్‌ల్లో ఒకటి దాదాపు పూర్తి కావొచ్చింది. మరొకటి స్లాబ్ పూర్తయింది. ఫిర్యాదుదారుల ఒత్తిడి మేరకు తహసీల్దార్ ఈ నిర్మాణాన్ని ఆపేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో నిర్మాణదారుడు మే 29వ తేదీ 2026న హైకోర్టును ఆశ్రయించి ప్లాట్ నెంబర్ 8లో నిర్మిస్తున్న బిల్డింగ్ 1080.58 చ.మీ స్థలం దక్షిణ భాగం ఇంటి నిర్మాణంపై రిట్ పిటిషన్ వేశారు. WP NO: 16859 OF 2026 ప్రకారంగా నిర్మాణదారుడు ప్రిన్సిపల్ సెక్రటరీ రెవెన్యూ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, మేడిపల్లి మండల తహసీల్దర్, మేడిపపల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, డిప్యూటీ కమిషనర్ బోడుప్పల్ సర్కిల్-10 అధికారులను రెస్పాండెంట్స్‌గా రిట్ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై జూన్ 15లోపు పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఫిజికల్‌గా ఈ భూమి సీలింగ్‌లో ఉన్నది అంటూ రెవెన్యూ అధికారులు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేస్తారా అనేదే ఇక్కడ ప్రధానంగా చర్చనీయాంశంగా మారింది. నిజంగా ఈ భూమిని కాపాడాలనే ఉద్దేశం అధికారులకు లేదని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులే నిర్మాణదారుడికి సలహాలు ఇస్తున్నారని పేర్కొంటున్నారు. ఎందుకంటే ఇక్కడి సీలింగ్ భూమిలో నిర్మాణం చేపడుతుండగా ప్రారంభ దశలో ఫిర్యాదు చేయగా పనులను ఆపామని తహసీల్దార్ చెప్పుకుంటూ వచ్చారే తప్ప నిర్మాణాన్ని ఆపలేదని చెబుతున్నారు. ఇప్పుడు కూడా ఈ భూమి సీలింగ్‌లో ఉన్నదని కౌంటర్ దాఖలు చేసే అవకాశం కన్పించడం లేదని ఆరోపిస్తున్నారు. గతంలో కూడా మేడిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 103లోని సర్కారు భూమిలోనూ అక్రమ నిర్మాణాలు చేపట్టగా కొంతమంది ఫేక్ పట్టాలతో హైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా వాటిపై కూడా కౌంటర్ దాఖలు చేయలేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులైన స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**మూడు నెలల క్రితమే ఫిర్యాదు చేశా.. ముడి మార్టిన్**

శ్రీనివాస హిల్స్ కాలనీలోని ప్లాట్ నెంబర్ 8లో నిర్మాణం చేపడుతున్న రెండు ఇండ్లు ఫిజికల్‌గా సీలింగ్ భూమిలో ఉన్నాయి. దీనిపై మూడు నెలల క్రితం పిల్లర్ల నిర్మాణ దశలో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశాను. సీలింగ్ భూమిని పక్క సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తగిన ఆధారాలతో వివరించాను. నిర్మాణ పనులు అడ్డుకున్నట్లు తమకు చెప్పారే తప్ప ఆ పనులు కొనసాగాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ఈ భూమి సీలింగ్‌లో ఉన్నదని హైకోర్టులో రిట్ పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేయాలి. ప్రభుత్వ భూములు భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యతను గుర్తించాలి.

# "ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య"



**రాయికల్; జూన్ 11 (ప్రజావాణి) :** రాయికల్ మండలంలోని ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఉపాధ్యాయ బృందంతో కలిసి ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఇటిక్యాల గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను రక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులందరిపై ఉందన్నారు. గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే ఉన్నత పదవులు, ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం,హన్మంతరావు, ఎద్దండి రమేష్ రెడ్డి, స్వర్ణలత,రాజం తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం (ప్రజావాణి )** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (11.06.2026) శుభగాత్రి ఆర్ట్స్ అకాడమి, గుంటూరు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, తాండవనృత్యకరీ, శివతాండవస్తోత్రం, శివాష్టకం, నమః శివాయతే, తదితర గీతాలకు హర్షిత, సంవిద, ధాత్రీశ్రీనిధి, కార్తిక, వైష్ణవి,ఆశ్రిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# కార్మికుల పాత్ర ఎంతో గొప్పది తమ చెమట చుక్కలను ధారపోసి ప్రజలకు సేవ చేస్తున్నారు

- పారిశుద్ధ్య కార్మికులు సహా ప్రతి కార్మికుడు సమాజానికి అవసరమైన కార్మికులు
- పూదరి రేణుక శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**జమ్మికుంట జూన్ 11 (ప్రజావాణి)** కార్మికులను గౌరవించడం అంటే శ్రమను గౌరవించడంసమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర ఎంతో గొప్పది తమ చెమట చుక్కలను ధారపోసి ప్రజలకు సేవ చేస్తూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ అభివృద్ధికి బాటలు వేస్తున్న కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత కార్మికులను గౌరవించడం అంటే వారి శ్రమను అంకితభావాన్ని కష్టాన్ని గౌరవించినట్టేఎవరైనా పదవిలో ఉన్నారని అధికారం ఉందని తోటి కార్మికులను చిన్నచూపు చూడడంఅవమానకరంగా మాట్లాడడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం సరైన పద్ధతి కాదు గౌరవం అనేది హోదాలతో రాదు మన ప్రవర్తనతో వస్తుంది మనం ఇతరులకు ఎంత గౌరవం ఇస్తామో అంతే గౌరవం సమాజం నుంచి మనకు లభిస్తుందిపారిశుద్ధ్య కార్మికులు సహా ప్రతి కార్మికుడు సమాజానికి అవసరమైన సేవలను అందిస్తున్నాడు అందువల్ల వారిపట్ల మర్యాదగా స్నేహపూర్వకంగామానవత్వంతో వ్యవహరించడం మన సంస్కృతి పరస్పర గౌరవం సహకారం సోదరభావం ఉన్న చోటే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది కార్మికులను గౌరవించడం అంటే శ్రమను గౌరవించడంశ్రమను గౌరవించే వారినే సమాజం గౌరవిస్తుందిగౌరవం ఇవ్వండి గౌరవం పొందండిమర్యాద చూపండిమనుషుల మనసులు గెలుచుకోండి

# మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజ్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్




**షాద్ ప్రజావాణి జూన్ 11:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ పరిగి రోడ్డు అంబికా స్టీల్ షాప్ వద్ద మిషన్ భగీరథ లీకేజీ మరమ్మత్తు పనులను పరిశీలించిన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, కౌన్సిలర్ రాజు నాయక్, జమ్రుద్ ఖాన్, మున్సిపల్ అధికారులు సాయి కిరణ్, నరేష్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# యారం జార్జి రెడ్డి మృతికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 11 :** నియోజకవర్గంలోని కొందుర్గ్ మండల కేంద్రం లూర్దునగర్‌కు చెందిన యారం జార్జి రెడ్డి గారి దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన యారం జార్జి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. యారం జార్జి రెడ్డి మరణం బాధాకరమని పేర్కొన్న అంజయ్య యాదవ్, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, నాయకులు రెడ్డి నర్సింలు, చందు, సున్నాల,అంజయ్య,విజయ్, వాసురి,నవీన్, సాయి, జంగయ్య, కృష్ణ, కుమార్, ఇస్తాకార్ తదితరులు పాల్గొన్నారు..

# సుందరగిరిలో పూర్తయిన వీరబ్రహ్మంగారి గుడి స్లాబ్ నిర్మాణం

- సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



**చిగురుమామిడి (మన ప్రజావాణి ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో, దాతల సహకారంతో వీరబ్రహ్మంగారి గుడి స్లాబ్ నిర్మాణ పనులు గురువారం విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామశాఖ అధ్యక్షులు కందుకూరి సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామంలో వీరబ్రహ్మంగారి గుడి నిర్మాణం చేపట్టడం ఆనందకరమైన విషయమని తెలిపారు. గ్రామ ప్రజలు, దాతల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. గుడి నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ సంఘ నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ మండల అధ్యక్షులు శ్రీరామోజు రాజ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు కందుకూరి సత్యనారాయణ, రామోజీ కృష్ణమాచారి, ఉపాధ్యక్షులు శ్రీరామోజీ రాములు, రాంపల్లి వెంకటాచారి, శ్రీరామోజు బ్రహ్మచారి, కందుకూరి లక్ష్మణాచారి, శ్రీరామోజు మణికంఠ, సిలుమోజు శ్రీకాంత్, సంఘ సభ్యులు, మేస్త్రి గంగు కుమార్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొండంరాజుపల్లి క్రికెట్ టోర్నీలో గట్లమల్యాల జట్టు విజేత



**ప్రజావాణి,నంగునూరు, జూన్ 11:** నంగునూరు మండలంలోని కొండంరాజుపల్లి లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గట్లమల్యాల జట్టు అద్భుత ప్రతిభ కనబర్చి విజేతగా నిలిచింది. కెప్టెన్ రంగు చింటూ గౌడ్ నాయకత్వంలో జట్టు బస్వాపూర్, ముంద్రాయి, పాలమాకుల, రాజగోపాలపేట జట్లపై వరుస విజయాలు సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో సొంత మైదానంలో ఆడుతున్న కొండంరాజుపల్లి జట్టుపై గట్లమల్యాల జట్టు ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా విజేత జట్టు ఆటగాళ్లను గ్రామ సర్పంచ్ ఇంగే నరేష్ అభినందించారు. క్రీడాకారులు ఇలాగే మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జట్టు గెలుపుకు గుర్తుగా ఆటగాళ్ల కోరిక మేరకు రెండు క్రికెట్ బ్యాట్లను అందజేస్తానని సర్పంచ్ ప్రకటించారు. టోర్నమెంట్ నిర్వాహకులు, అభిమానులు కూడా విజేత జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా రామ్ ప్రసాద్ బిస్మిల్ జయంతి.



**మన ప్రజావాణి మందమర్రి జూన్ 11:** పట్టణంలోని మాజీ ఆర్మీ జవాన్ ప్రస్తుత ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్ హాల్,రాణి పివ్ హాల్ దంపతులు గురువారం తన నివాసంలో రాంప్రసాద్ బిస్మిల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను నేటి యువతకు తెలియజేయాలని మహనీయుల జయంతి, వర్ధంతిలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాంప్రసాద్ బిస్మిల్ 1887 జూన్ 11న బ్రిటిష్ ఇండియాలో వాయవ్య సరిహద్దు ప్రావిన్స్ లోని షాజహాన్ పూర్ లో జన్మించాడు. హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే విప్లవ సంస్థ వ్యవస్థాపక సభ్యుల్లో బిస్మిల్ ఒకరు, భగత్ సింగ్ అతనిని ఉర్దూ హిందీ భాషల్లో గొప్ప కవిగా ప్రసంసించేవారు. మణిపూర్ కుట్రలో 1925 కకోరి కుట్ర వంటి వాటిలో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాడు. స్వామి దయానంద సరస్వతి రాసిన సత్యార్థి ప్రకాష్ పుస్తకం స్ఫూర్తినివ్వగా అతను ఆర్య సమాధి సంస్థతో అనుబంధం కలిగి ఉండేవాడు. 1927 డిసెంబర్ 19న బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి రాంప్రసాద్ బిస్మిల్ స్వతంత్ర సమరయోధుడు అయ్యాడు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ విప్లవకారుడు. ఆయన బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి అమరులయ్యారు. ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు.

# సేంద్రీయ సాగు వైపు తీసుకెళ్తాం ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు రైతులకు పిలుపునిచ్చిన

- రసాయన ఎరువులు వదలండిప్రకృతి వ్యవసాయంవైపు మళ్లండి
- 25 వేల మందిని రైతులను సేంద్రీయ సాగులోకి తీసుకువస్తామని ప్రకటించారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**జమ్మికుంట జూన్ 11 (ప్రజావాణి)** రసాయన ఎరువులతో పండించిన పంటలను తినడం అంటే డబ్బులు ఇచ్చి రోగాలను కొనుగోలు చేయడమేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో గురువారం జరిగిన ప్రకృతి వ్యవసాయంపై రైతుల సమ్మేళనం'లో ఆయన పాల్గొన్నారు. రైతులు ఇకనైనా రసాయనాల వాడకాన్ని తగ్గించి ప్రకృతి సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించేందుకు కేంద్రం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 25 వేల మంది రైతులను సేంద్రీయ సాగులోకి తీసుకువస్తామని ప్రకటించారు. జమ్మికుంట కేవీకే ఆధ్వర్యంలో ఇప్పటికే 19 గ్రామాల్లో 10 వేల ఎకరాల్లో సేంద్రీయ సాగు జరుగుతోందని భవిష్యత్తులో దీనిని 50 వేల ఎకరాలకు విస్తరిస్తామని పేర్కొన్నారుప్రభుత్వ ప్రోత్సాహకాలుఆర్థిక లబ్ధిరసాయనాల వినియోగంతో నేల సారం దెబ్బతింటోందని, పంజాబ్ వంటి ప్రాంతాల్లో క్యాన్సర్ కేసులు పెరగడం దీనికి నిదర్శనమని మంత్రి హెచ్చరించారువిదేశీ ఎరువుల దిగుమతుల కోసం ఏటా రూ. 1.20 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, దేశ సంపదను కాపాడుకోవాలంటే ప్రకృతి వ్యవసాయమే సరైన మార్గమని చెప్పారు. పరంపరాగత్ కృషి వికాస్ యోజన, పీఎం-ప్రణామ్ వంటి పథకాల ద్వారా సేంద్రీయ సాగు చేసే రైతులకు ఎకరానికి రూ. 4 వేల చొప్పున ప్రోత్సాహం అందిస్తున్నట్లు వివరించారు రైతులు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ ఆరోగ్యకరమైన ఆహార సాగును చేపట్టాలని ఆయన కోరారుప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మళ్లడం వల్ల ఆహార భద్రతతో పాటు ప్రజల ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయి రసాయనాలపై ఆధారపడటం తగ్గడం వల్ల రైతుల సాగు ఖర్చులు తగ్గి, ఆర్థిక స్వావలంబన పెరుగుతుంది. తద్వారా నేల తల్లికి ప్రాణం పోస్తూ, విషరహిత సమాజాన్ని నిర్మించే అవకాశం ఉంటుంది

# చెరువును కొల్లగొడుతున్న మట్టి మాఫియా..!

- ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు..
- అనుమతులు లేకుండానే యథేచ్ఛగా తవ్వకాలు

**పరకాల/ఆత్మకూర్, జూన్ 11(ప్రజావాణి) :** ఆత్మకూరు మండలం పెద్దాపూర్ పెద్ద చెరువులో అక్రమ మట్టి, మొరం దోపిడీ బహిరంగంగానే కొనసాగుతోంది. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే చెరువులోని మట్టి, మొరంను ట్రాక్టర్ల ద్వారా తరలించి ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తూ కొందరు అక్రమార్కులు లక్షలు ఆర్జిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గురువారం కూడా చెరువులో నుంచి భారీగా మట్టి, మొరం తరలింపు కొనసాగింది. ఈ విషయమై గ్రామస్తులు పలుమార్లు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ రవాణా బహిరంగంగా జరుగుతున్నా అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి ఎండాకాలంలో చెరువుల మట్టిని దోచుకుని సొమ్ము చేసుకునే మట్టి మాఫియాకు కాసుల వర్షం కురుస్తోందని, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దందా యథేచ్ఛగా సాగుతోందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ



విషయమై ఇరిగేషన్ ఏఈ వాసంతిని వివరణ కోరగా, చెరువులో



మట్టి తరలింపునకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకుని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

# నూతన ఏరియా ఆసుపత్రిని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి

**పరకాల జూన్ 12(ప్రజావాణి ):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం పరకాల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అత్యాధునిక వైద్య పరికరాలు, మెరుగైన మౌలిక వసతులతో త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. గురువారం పరకాలలో నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్పర్సన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్, పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, ఆర్డీవో డి.ఎస్. వెంకన్న, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ఆరోగ్యశ్రీ నిధుల ద్వారా రూ. 79.18 లక్షల వ్యయంతో వైద్య పరికరాల కొనుగోలు, అత్యవసర మందుల నిల్వలు,



శస్త్రచికిత్సలకు అవసరమైన పరికరాలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై అధికారులు, కమిటీ సభ్యులతో చర్చించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల సంఖ్య, ప్రతిరోజూ వైద్య సేవల కోసం వచ్చే రోగుల వివరాలు, నెలవారీ ప్రసవాలు, శస్త్రచికిత్సల సంఖ్య, మందుల నిల్వలు, నూతన ఆసుపత్రికి అవసరమైన అదనపు పరికరాలు, అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్ల గణాంకాలు, ఆసుపత్రి పరిధిలోని మండలాల వివరాలను ఎమ్మెల్యే సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన బిల్లులు, రికార్డులను పరిశీలించారు. బిల్లులు, రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై సూపరింటెండెంట్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ..మాట్లాడుతూ పరకాల ఏరియా ఆసుపత్రి ద్వారా ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా అనస్థీషియా వైద్యుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన అన్ని మందులు ఆసుపత్రిలో నిల్వ ఉంచాలని ఆదేశించారు. గత నెలలో నూతన ఏరియా ఆసుపత్రిని సందర్శించి, అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులు, అభివృద్ధి పనుల వివరాలను ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన ప్రతి రశీదు, బిల్లు, రికార్డును పారదర్శకంగా, సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అభివృద్ధి పనులను సంబంధిత ఏజెన్సీలు వేగవంతంగా పూర్తి చేసి ఆసుపత్రిని త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.

అదేవిధంగా పరకాలలో అసంపూర్తిగా ఉన్న మార్కెట్ భవన సముదాయం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించండి

- ప్రైవేటు ఫీజుల భారం నుంచి విముక్తి పొందండి
- సర్కారు పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులు
- నీరుకుళ్ళ సర్పంచ్ తడక నిరజ శ్రీనివాస్ గౌడ్




**పరకాల /ఆత్మకూరు, జూన్ 12 (ప్రజా వాణి ):** నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని నీరుకుళ్ళ గ్రామ సర్పంచ్ తడక నిరజ శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు పాఠశాలల ఫీజుల భారం నుంచి బయటపడి ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన, డిజిటల్ తరగతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన ఉపాధ్యాయుల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరుగుతోందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం ఉత్తమ నిర్ణయమని సర్పంచ్ తడక నిరజ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గ్రామ ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# నేత వ్యాఖ్యలు రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం

- మార్క రఘుపతి గౌడ్, ఉమాదేవి



**పరకాల,జూన్ 12(ప్రజావాణి ):** ప్రజాపాలన వార్డు సభల ఉద్దేశాన్ని తప్పుదోవ పట్టించేలా బీఆర్ఎస్ నేత కొక్కిరాల రాకేశ్‌రావు చేస్తున్న వ్యాఖ్యలు ఆయన రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు మార్క రఘుపతి గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఉమాదేవి విమర్శించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పారదర్శకమైన పాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంటే, దాన్ని కాలయాపన అంటూ విమర్శించడం హాస్యాస్పదమని వారు పేర్కొన్నారు. రాకేశ్‌రావు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రఘుపతి గౌడ్, ఉమాదేవి దంపతులు, ప్రభుత్వ కార్యక్రమాలను బయట విమర్శిస్తూనే, అదే సమయంలో అధికారిక వేదికలను ఆయన ఎలా అలంకరిస్తున్నారని ప్రశ్నించారు. అభివృద్ధిని అడ్డుకుంటూ ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తూనే, మరోవైపు ప్రభుత్వ వేదికలపై గౌరవంగా కనిపించడం రాకేశ్‌రావు ద్వంద్వ వైఖరికి పరాకాష్ట అని వారు ఎద్దేవా చేశారు. ప్రజా క్షేత్రంలో ఇలాంటి నాటకీయ రాజకీయాలు మానుకోవాలని వారు హితవు పలికారు. గత పదేళ్ల పాలనలో సమస్యలను గాలికొదిలేసిన బీఆర్ఎస్ నేతలు, నేడు ప్రజల వద్దకే వస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరమని వారు అన్నారు. ప్రజా పాలన సభల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరవేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా పరిష్కరిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజాహిత పనులకు ఆటంకం కలిగించే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు

# హైటెక్ సిటీలో 15 ఎకరాల భూమికి హైడ్రా కంచె - మార్కెట్ విలువ రూ.3 వేల కోట్లు



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ ఖానామెట్ గ్రామం పరిధిలో అరబిందో టవర్స్ పక్కనున్న 15 ఎకరాల ప్రభుత్వ భూమికి బుధవారం హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) కంచె ఏర్పాటు చేసింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాల ప్రకారం ప్రభుత్వ భూమి సంరక్షణకు చర్యలు చేపట్టినట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. మార్కెట్లో ఈ భూమి విలువ సుమారు రూ.3 వేల కోట్లు ఉంటుందని పేర్కొన్నారు.ఆ భూమి మాదే : రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లోని 41/12, 13, 14 సర్వే నంబర్లలో ప్రభుత్వానికి సంబంధించిన పదిహేను ఎకరాల భూమి ఉంది. దీనిపై ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తుల మధ్య వివాదం కొనసాగింది. ఈ స్థలాన్ని ఖాళీ చేయాలంటూ 2016లో టీజీఐఐసీ(తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ, భూమి తమదేనంటూ ఇట్టినా ప్రాపర్టీస్ హైకోర్టును ఆశ్రయించింది.పట్టా పత్రాలు నకిలీవి : జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి దశాబ్దం నాటి భూ వివాదానికి తెరదించారు. ఈ భూమిని మాజీ సైనికుల కోటా కింద ప్రభుత్వం 1963లో కేటాయించినట్లు ఎలాంటి ఆధారాల్లేవని, పిటిషనర్ సమర్పించిన పట్టా పత్రాలు నకిలీవని న్యాయస్థానం అభిప్రాయపడింది. రాజేంద్రనగర్ తహసీల్దార్ ఆఫీస్?ను? 1978లో ఏర్పాటు చేస్తే పిటిషనర్ చూపుతున్న 1972, 1973 నాటి ధృవపత్రాల్లో ఆ కార్యాలయం పేరు ఉందని హైకోర్టు ప్రశ్నించింది.ప్రభుత్వ భూమిని కొట్టేయాలని యత్నం : తెలంగాణ ఆర్‌వోఆర్ (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) చట్టం ప్రకారం ప్రొసీడింగ్స్‌ను సంబంధిత తహసీల్దార్ మాత్రమే జారీ చేయాల్సి ఉంటుందని కోర్టు తెలిపింది. ప్రొసీడింగ్స్ జారీ చేసిన అధికారి పేరు పి.నరసింహరావుగా పిటిషనర్ సమర్పించిన పత్రాల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వ రికార్డుల్లో ఆ పేరు గల అధికారికి సంబంధించిన వివరాలు లేవని పేర్కొంది. నకిలీ పత్రాలతో పిటిషనర్ ప్రభుత్వ భూమిని కొట్టేయాలని ప్రయత్నిస్తున్నా రని ఆక్షేపించిన న్యాయస్థానం ఈ భూములను రక్షించాల్సిందేనని ప్రభుత్వం వినిపించిన వాదనలతో న్యాయమూర్తి ఏకీభవించారు. ప్రభుత్వ భూమి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు హైడ్రా తెలిపింది. రెవెన్యూ అధికారులు కంచె ఏర్పాటు కోసం హైడ్రాను ఆశ్రయించగా, తాము ఆ పనిని పూర్తి చేసినట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు.2 లక్షల కోట్ల మైలురాయికి : హైడ్రా ఏర్పాటు చేసినప్పటి నుంచి రూ.1.10 లక్షల కోట్ల విలువ చేసే సర్కారు భూములను అక్రమార్కుల చెర నుంచి విడిపించినట్లు హైడ్రా వెల్లడించింది. వచ్చే ఏడాది వరకు మరో రూ.లక్ష కోట్ల విలువైన భూమిని కాపాడి రూ.2 లక్షల కోట్ల మైలురాయిని అధిగమించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపింది. దీనిలో భాగంగా కబ్జా చెరలో ఉన్న భూములు, చెరువుల వివరాలను హైడ్రా ఆరా తీస్తోంది.

# మమత ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

● తండ్రి అయిలయ్య పలుమార్లు ప్రశ్నించగా,మంచిర్యాలకు చెందిన రవికుమార్ ప్రేమిస్తున్నానని చెప్పింది




**జమ్మికుంట జూన్ 1 1( ప్రజావాణి):**గంగ్రపల్లి గ్రామానికి చెందిన గుంటి అయిలయ్య (60) తన కుమార్తె గుంటి మమత (30) అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న అయిలయ్యకు ఒక కుమారుడు,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.చిన్న కుమార్తె మమత డిగ్రీ వరకు చదివి ఇంటి వద్దనే ఉంటోంది.పెళ్లి సంబంధాలు తీసుకొచ్చిన ప్రతిసారి మమత తనకు ఇష్టం లేదని తిరస్కరిస్తూ వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ విషయమై తండ్రి అయిలయ్య పలుమార్లు ప్రశ్నించగా,మంచిర్యాలకు చెందిన రవికుమార్ను ప్రేమిస్తున్నానని మమతతెలిపినట్లుపేర్కొన్నారుఅయితే గురువారం (జూన్ 11) తెల్లవారుజామున 3 గంటల నుంచి 4 గంటల మధ్య కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో మమత ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయిందని ఫిర్యాదులో తెలిపారు. ఇంటి నుంచి వెళ్లే సమయంలో ఆమె ఎరుపు రంగు టీ-షర్ట్, నైట్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. ఆమె ఎత్తు సుమారు 5.4 అడుగులు ఉండి,చామనఛాయ రంగు కలిగి ఉంటుందని వివరించారు.కుమార్తె కోసం బంధువులు,స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదని,ఆమె మంచిర్యాలకు చెందిన రవికుమార్ వద్దే ఉండి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అయిలయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# గంజా డాన్ నీతూబాయి - మళ్లీ తప్పించుకుంది



**హైదరాబాద్ :**ఒకే ఒక్క మహిళ తెలంగాణ ఈగల్, పోలీ సులు, ఎక్సైజ్ శాఖ వారిని ముప్పుతిప్పలు పెడు తోంది. ఐటీ కారిడార్ ప్రాంతంలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే లక్ష్యంగా రహస్యంగా గంజాయి విక్ర యాలను సాగిస్తూ రోజూ రూ.లక్షల్లో అక్ర మంగా సంపాదిస్తోంది. పోలీసులకు చిక్క కుండా దాదాపు ఏడాదికి పైగా అజ్ఞాతంలో ఉం టూ అనుచరులతో కలిసి నిత్యం పదుల సం ఖ్యలో యువకులకు గంజాయి విక్రయిస్తున్న ఆమె మరోసారి తప్పించుకుంది. ఈమె నివాసం దగ్గర స్పెషల్ ఆపరేషన్ నిర్వహించిన తెల ంగాణ ఈగల్ టీం, గంజాయి కొనుగోలు చేసే ందుకు వచ్చిన 47 మందిని అదుపులోకి తీసు కుని వాచారిస్తోంది. ఆమె నివాసంలో రూ. 2.60 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో ఈగల్ బృందం తెలి పింది.పరారీలో ఉంటూ దందా : హైదరాబాద్ నగరంలోని దూల్‌పేట ప్రాంతానికి చెందిన కాలాపతి నీతూబాయి(48) నానక ్రాంగూడలోని లోథాబస్తీని అడ్డాగా చేసుకుని గంజాయి విక్రయిస్తోంది. స్థానికంగా ఉన్న ఓ కిరాణదుకాణాన్ని ఏర్పాటు చేసి 10 సంవత్సరాలుగా కుటుంబసభ్యులతో కలిసి పెద్ద ఎత్తున గంజాయి విక్రయాలను సాగిస్తోంది. ఆమెపై ఉన్న కేసులు చూస్తే ఎవరైనా అవాక్కవాల్సిందే. 2017 నుంచి 2024 వరకు నీతూబాయిపై 20 కేసులు నమోదయ్యాయి. 2023లో అరెస్టయినప్పుడు ఆమెకు సంబంధించిన 16 బ్యాంకు అకౌంట్లలో రూ.1.53 కోట్ల నగదు లభ్యమైంది. గంజాయి అమ్మకం ద్వారా రూ.2 కోట్ల స్థిరాస్తులను సమ కూర్చుకున్నట్లుగా తెలుసుకున్న పోలీసులు ఎన్‌డీపీఎస్ చట్టం కింద వాటిని స్వాధీనం చేసు కున్నారు. చాకచక్యంగా పరైరన నీతూబాయి : చివరిసారిగా 2024 మార్చి నెలలో ఈగల్ పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌కు చిక్కి అరెస్ట యింది. ఆమె వద్ద నుంచి రూ.34.40 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించి ఆమెను జైలుకు పంపారు. బయటకొచ్చి ఏడాది కాలంగా అజ్ఞాతంలో ఉంటూ ఆమె గంజాయిని విక్రయిస్తున్నట్లు తేలింది. కుటుంబ సభ్యులు హైదరాబాద్ నగరవ్యాప్తంగా విక్రయాలను సాగిస్తున్నారు. ఈ దందాపై సమాచారం అందుకున్న పోలీసులు నానక్‌రామ్ గూడలోని ఆమె నివాసంపై ఈగల్ ఫోర్స్ బృందాలు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి కొనుగోలు చేసేందుకు వచ్చిన 47 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈగల్ రాకను ముందే పసిగట్టిన నీతూబాయి అక్కడి నుంచి చాకచక్యంగా తప్పించుకుంది. గంజాయి కొనేందుకు వచ్చిన 47 మందిని పోలీసులు విచారిస్తున్నారు.నీతూబాయి మొదటి నుంచి పోలీసులకు కొరకరాని కొయ్యగా మారింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా తప్పించుకుంటూ పోలీసులకు సవాల్ విసిరింది. అందుకే 2023లో ఆమెను అరెస్ట్ చేసినప్పుడు పోలీసులు పెద్ద ఆపరేషన్ చేపట్టాల్సి వచ్చింది. అతికష్టం మీద ఆమెను అరెస్ట్ చేసి జైలుకు పంపినా, తన ప్రవర్తన మార్చుకోలేదు. మళ్లీ అదే బిజినెస్ చేస్తూ తప్పించుకు తిరుగుతోంది. మరోవైపు ఈగల్ బృందం త్వరలోనే అరెస్ట్ చేయాలని ఆమెపై ప్రత్యేక నిఘా పెట్టింది. రెచ్చిపోతున్న గంజాయి ముఠాలు : పోలీసులు డ్రగ్స్ కట్టడికి ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ డ్రగ్స్ పెడ్లర్లు మాత్రం తగ్గడం లేదు. గుట్టుగా నగరానికి గంజాయి తేవడం యువతే టార్గెట్‌గా చేసుకుని విక్రయించడం సాధారణమైపోయింది. అంతర్జాతీయ హైడ్రోఫోనిక్ గంజాయి గ్యాంగ్‌ను ఇటీవల ఈగల్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి సుమారు రూ.12కోట్ల విలువైన భారీ స్థాయిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

# శ్రీస్వామి అమ్మ వార్ల సేవలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (దేవదాయశాఖ)



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 11( ప్రజావాణి )**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (దేవదాయశాఖ) శ్రీ సి.హెచ్.సీతారామాంజనేయప్రసాద్ ఈరోజు (11.06.2026) శ్రీశైలానికి విచ్చేసి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సాయంకాలం ఆలయం వద్దకు చేరుకున్న వీరికి కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు, అర్చక స్వాములు, ఆలయ అధికారులు సాదరముగా స్వాగతం పలికారు. అనంతరం వీరు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనాంతరము వీరికి వేదాశీర్వచనముతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటము అందజేయబడ్డాయి.ఈ సందర్భముగా శ్రీ సి.హెచ్.సీతారామాంజేనేయ ప్రసాద్ వారు మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి సంబంధించి మరియు ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి పలు అంశాలను కార్యనిర్వహణాధికారి వారితో చర్చించారు.

# పాలు తాగితే 3 రోజులు ఆస్పత్రి పాలయ్యాను



**హైదరాబాద్ :**దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి నెలకొందని కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్? జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతు సమ్మేళనం ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ హాజరయ్యారు.ప్రధాని నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి : రైతు సమ్మేళనంలో బండి సంజయ్ మాట్లాడుతూ, హైదరాబాద్ నగ రంలో పాలు తాగి మూడు రోజులు ఆసుపత్రి పాలయ్యానని తెలిపారు. 20 సంవత్సరాల్లో ఎప్పుడూ తనకు జ్వరం రాలేదని, షుగర్, బీపీ లేదని గుర్తు చేసుకున్నారు. ప్రధాన మంత్రి నరే ంద్ర మోదీయే తనకు స్ఫూర్తి ని తెలియ ఓజేశా రు.రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలి : ప్రస్తుతం భూమి అంతా కెమికల్స్‌తో నిండిపో యిందని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. రోగానికి కారకులం మనమేనని, నివారించగలిగేది మనమేనని అన్నారు. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 2,400 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తే రెండు, మూడు సంవత్సరాలు లాభాలు రాక పోయినా, ఆ తరువాత రైతన్నలు కోటీ శ్వరుల వుతారని స్పష్టం చేశారు. ఆర్గానిక్ ఉత్పత్తులను కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, అన్నదా తలు ఇది గమనించి ప్రకృతి వ్యవసా యం చేయాలని సూచించారు. యూరి యా దిగుమతి చేసుకో వడం బాధాక రం : ముందుగా సేంద్రీయ సాగు చేసే రైతులు కోటీశ్వరులు కావొచ్చని, బడ్జెట్ లో రూ.2 లక్షల కోట్లు యూరియాకు ఖర్చు చేస్తున్నామని బండి సంజయ్? తెలిపారు. రూ.1.20 లక్షల కోట్ల సొమ్ము విదేశాలకు పంపి యూరియా దిగుమతి చేసుకోవడం బాధాకరమని అన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25,000 మంది అన్నదాతలను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు.అందుకే మేక్ ఇన్ ఇండియా : ప్రకృతి వ్యవసాయంతో వచ్చిన పంటకు మద్దతు ధర ఇచ్చేలా చూస్తామని రైతులకు బండి భరోసా ఇచ్చారు. మన దేశ సొమ్మును విదేశాలకు పంపి బంగారం, ఆయిల్, ఎలక్ట్రానిక్ వస్తువులను కొంటున్నామని అన్నారు. అందుకే మేక్ ఇన్ ఇండియాతో స్వదేశీ ఉత్పత్తులను నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని వెల్లడించారు."ప్రకృతి వ్యవసాయానికి కేంద్రం రూ.4 వేల ప్రోత్సాహకం ఇస్తుంది. ప్రకృతి వ్యవసాయం చేసి సెల్ఫీ పంపిన రైతులను సన్మానిస్తా. జాతీయ కృషి యోజనకు కేంద్రం రూ.2400 కోట్లు కేటాయించింది. ప్రకృతి వ్యవసాయానికి ఎకరానికి రూ.4 వేల ప్రోత్సాహం ఇస్తోంది. కోటి మంది లక్ష్యంగా 30 వేల క్లస్టర్లు 30 లక్షల మంది రైతులకు శిక్షణ"

# ఐటీ ఉద్యోగులే లక్ష్యంగా గంజాయి విక్రయం



**హైదరాబాద్, జూన్ 11:**

గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి అమ్ముతున్న ఓ వ్యక్తిని శేరిలింగంపల్లి ఎస్‌ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోపనపల్లిలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ గేటు ముందు అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా.. అతడి వద్ద ఉన్న బ్యాగులో గంజాయిని గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి కేజీన్నర గంజాయిని, మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బికాశ్ బైక్‌గా గుర్తించారు.బికాశ్.. గోపనపల్లిలో ఉంటూ సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తూ గంజాయిని విక్రయిస్తున్నట్లు విచారణలో బయటపడింది. తరచూ ఒరిస్సా నుంచి గంజాయిని తెచ్చి ఐటీ ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. స్వాధీనం చేసుకున్న గంజాయిని, నిందితుడిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించినట్లు శేరిలింగంపల్లి ఎస్‌ఓటీ పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉద్యోగ నియామకాలపై రాజీనామాకు సిద్ధం



**హైదరాబాద్ :** రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని అబద్దాలతో కాలం గడిపారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ విమర్శించారు. గడిచిన రెండేళ్లలో ఉద్యోగ నియమకాల పై ముఖ్యమంత్రికి సవాలు విసిరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డి సుధీర్ రెడ్డి, మాదవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ రాజుతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు.గత ఎన్నికల్లో ప్రతి ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులందరూ నిరుద్యోగులకు హామీ ఇచ్చారని, నేటికి కేవలం 12 వేల 600 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ హయాం లోనే ఇచ్చిన నోటిఫికేషన్లను మాత్రమే భర్తీ చేశారని ఆరోపించారు. 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు రుజువు చేస్తే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేస్తామని, దమ్ముంటే మీరు రాజీనామా చేయాలని ముఖ్యమంత్రికి డిమాండ్ చేశారు.ఫార్మా కంపెనీలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నగరానికి దూరంగా ఫార్మాసిటీ కోసం స్థలాన్ని ఎంపిక చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఆనవాళ్లు కనిపించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మాసిటీ స్థలంలో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి పూనుకున్నారని వెల్లడించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సెక్రటేరియట్, కమాండ్ కంట్రోల్ రూం , కేబుల్ బ్రిడ్జితో పాటు అనేక నిర్మాణ పనులను కేసీఆర్ చేపట్టారని గుర్తు చేశారు.

# నిరుద్యోగులను వంచించడమే.. 5 వేల ఉద్యోగాలతో నోటిఫికేషన్ విడుదలపై హరీశ్ రావు



**హైదరాబాద్:** పోలీసు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువత, ఈరోజు హైదరాబాద్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కలిసి.. నోటిఫికేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై వినతి పత్రం సమర్పించారు. నిరుద్యోగుల ఆవేదనను సావధానంగా విన్న హరీశ్ రావు , కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఓ ప్రెస్ మీట్ విడుదల చేశారు. తాము అధికారంలోకి వస్తే ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్, రెండున్నరేళ్లు గడుస్తున్నా కనీసం 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేకపోయిందని హరీశ్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఒకేసారి 16 వేలు, 17 వేల చొప్పున భారీగా నోటిఫికేషన్లు పోలీస్ శాఖలో ఇచ్చామని, కేవలం పోలీస్ శాఖ లోనే దాదాపు 48 వేల పోస్టులు భర్తీ చేసామని ఆయన గుర్తుచేశారు.రాష్ట్రంలో 19,000 పోలీసు పోస్టులు ఖాళీగా ఉన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి, డీజీపీ చెబుతుంటే.. కేవలం 5 వేల ఉద్యోగాలతోనే నోటిఫికేషన్ ఇస్తామనడం నిరుద్యోగులను వంచించడమేనని హరీశ్ రావు విమర్శించారు. తక్షణమే మొత్తం 19 వేల ఖాళీల భర్తీకి ఒకేసారి నోటిఫికేషన్ ఇవ్వాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.గ్రామీణ యువతకు తీవ్ర అన్యాయం.కేవలం 5 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇస్తే, అందులో 2 వేల పోస్టులు హైదరాబాద్ పరిధిలోకే వెళ్లిపోతాయని.. మిగిలిన పోస్టుల్లో గ్రామీణ ప్రాంతాలకు, రిజర్వేషన్ల ప్రకారం ఒక్కో కులానికి ఒక్క పోస్టు కూడా దక్కదని, దీనివల్ల గ్రామీణ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రభుత్వాన్ని హరీశ్ రావు హెచ్చరించారు.ఈ రెండున్నర సంవత్సరాలుగా నోటిఫికేషన్లు లేక లక్షలాది మంది యువత వయోపరిమితి దాటిపోయి అర్హత కోల్పోతున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుదించిన ఏజ్ లిమిట్ ను వెంటనే రద్దు చేసి, బీఆర్ఎస్ హయాంలో ఉన్నట్లుగానే కానిస్టేబుల్ కు 36 ఏళ్లు, ఎస్సైకి 38 ఏళ్ల గరిష్ట వయోపరిమితిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈవెంట్స్ లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు కఠినతరం చేయడం పట్ల హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. లాంగ్ జంప్, షాట్ పుట్ లలో దూరం పెంచి మూడింటికి మూడు క్వాలిఫై కావాలనడం అన్యాయమన్నా రు. వెంటనే పాత విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో జాబ్ అప్లికేషన్లకు ఫీజు ఉండదని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వేల రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేస్తూ నిరుద్యోగుల నడ్డి విరుస్తోందని దుయ్యబట్టారు. మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే తక్షణం అప్లికేషన్ ఫీజు లేకుండా స్వీకరించాలని డిమాండ్ చేశారు. దిల్ సుఖ్ నగర్, అశోక్ నగర్ లాంటి ప్రాంతాల్లో వేలాది మంది అభ్యర్థులగత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదు ఈవెంట్లలో మూడింటికి అర్హత సాధిస్తే సరిపోయేదని, కానీ ఇప్పుడు సగత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదు ఈవెంట్లలో మూడింటికి అర్హత సాధిస్తే సరిపోయేదని, కానీ ఇప్పుడున్నద్ధమవుతున్నా ఈవెంట్స్ ప్రాక్టీస్ కోసం సరైన గ్రౌండ్స్ లేవని, వారికి ప్రతిరోజూ కొంత సమయం పాటు సమీపంలోని పోలీసు లేదా ఇతర గ్రౌండ్స్ కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, 19 వేల పోస్టులతోపాటు మేనిఫెస్టోలో చెప్పిన 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు సాధించేదాకా బీఆ ర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హరీశ్ రావు నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చారు.

## ఇరుముడితో అదృష్టం వెతుక్కుంటున్న భవానీ శంకర్



న్యూస్ ప్రజెంటర్ నుండి హీరోయిన్‌గా ఛేంజైన చెన్నై పొన్ను ప్రియా భవానీ శంకర్ అనతికాలంలోనే యా÷–టకెస్గా ఐడెంటిటీని దక్కించుకుంది. సపోర్టింగ్ రోల్స్ చేసుకుంటూ.. సెల్ఫ్ మేడ్ హీరోయిన్‌గా మేకోవర్ అయ్యింది. కోలీవుడ్‌లో ప్రూవ్ చేసుకున్న ఈ బ్యూటీ.. టాలీవుడ్‌లో మాత్రం సక్సెస్ కోసం స్ట్రగుల్ ఫేస్ చేస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు చేసిన త్రీ మూవీస్ ఫ్లాప్సే. సంతోష్ శోభన్ హీరోగా తెరకెక్కిన కళ్యాణం కమనీయంతో టాలీవుడ్ తెరంగేట్రం చేసింది ప్రియా భవానీ శంకర్. కానీ ఈ సినిమా వచ్చి పోయిన విషయం తెలియదు ఆడియన్స్‌కు. కానీ దూత వెబ్ సిరీతో చేరువైంది. ఇందులో నాగ చైతన్య భార్యగా కరెప్టెడ్ జర్నలిస్ట్‌గా నటించింది. ఈ సిరీస్.. గోపీచంద్‌తో భీమ, సత్య దేవ్ జీబ్రాలో నటించే తెచ్చిపెట్టింది కానీ, ఈరెండు బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడటంతో టీటౌన్‌లో అవకాశాలు తగ్గాయి. కోలీవుడ్ ఆఫర్స్‌తో కాలం నెట్టుకొస్తున్న ప్రియాకు.. మరొక ఛాన్స్ ఇస్తోంది టాలీవుడ్ . శివ నిర్వాణ- రవితేజ కాంబోలో తెరకెక్కుతోన్న ఇరుముడిలో నటిస్తోంది. రవితేజకు భార్యగా కావేరి పాత్రలో కనిపించబోతుంది. ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఫిల్మ్. షూటింగ్ కంప్లీట్ కావడంతో సెట్స్‌లోని పిక్స్ సోషల్ మీడియాలో పంచుకుంది ప్రియ. అలాగే దూత సీక్వెల్‌లోనూ కంటిన్యూ కాబోతుంది. రీసెంట్లీ ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. ప్రియా ఎ÷–లాప్స్ పట్టించుకోకుండా టాలీవుడ్ ఆఫర్స్ ఇస్తోంది.. మరీ మేడమ్ వాటిని సద్వినియోగం చేసుకుంటుందో లేదో.

## మరో లవ్ స్టోరీ దివానా




హర్షిత్, స్నేహ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'దీవాన' శ్రీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈసినిమా జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'చచ్చేంత ప్రేమ లేకపోతే అది లవ్వే కాదు..', 'ఎంతగొప్ప లవ్‌స్టోరీ అయినా..వన్‌సైడ్ లవ్‌తోనే మొదలవుతుంది' అనే డైలాగులు యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి.

## బాలయ్య కొత్త చిత్రం..ఎన్బీకె 111 టీజర్




గాడ్ ఆఫ్ మాసెస్.. ఈ ట్యాగ్ కి అర్హత ఉన్న ఏకైక టాలీవుడ్ నటుడు నందమూరి నటసింహం బాలకృష్ణ మాత్రమే. అసలు మాస్ అంటే బాలయ్య.. బాలయ్య అంటే మాస్. టాలీవుడ్ మాస్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ బాలయ్య. దాదాపు మూడు దశాబ్దాల క్రితమే మాస్ సినిమా అంటే ఎలా ఉంటుందో.. ముద్దుల మావయ్యతో మాస్ హిట్ అందుకున్న బాలయ్య, లారీ డ్రైవర్ తో మాస్ కి పూనకాలు తెప్పించి సమరసింహారెడ్డితో ట్రెండ్ సెట్టర్ మారి గాడ్ ఆఫ్ మాస్ గా మారారు. అప్పటి నుంచి బాలయ్యలోని మాస్ హీరో ఆడియెన్స్‌ను అలరిస్తునే ఉన్నాడు. దర్శకులు బాలయ్య కోసం రాసుకున్న మాస్ కథలు ఎన్నెన్నో. అయితే కొందరు హీరోలకు మాస్ అంటే ఒక లిమిట్ ఉంటుంది. మాస్ సినిమాలు ఇక చాలు బాబు అనేలా ఉంటుంది. కానీ బాలయ్య విషయంలో అలా కాదు. ఇంతకంటే మాస్ ఏం చూపిస్తారులే అనుకునేలోపే.. మాస్ కా బాప్ లాంటి సినిమా చేయడం బాలయ్య స్టైల్. సింహా, లెజెండ్, అఖండ లాంటి సినిమాల్లో బాలయ్యలోని కొత్త మాస్ హీరోని చూపించాడు బోయపాటి. మరి ఇంతకంటే మాస్ ఇంకేం ఉంటుంది అనుకుంటే.. వీరసింహారెడ్డిలో బాలయ్య చేసిన మాస్ తాండవానికి థియేటర్లు దద్దరిల్లిపోయాయి. ఇక డాకు మహారాజ్ అయితే నెక్స్ట్ లెవల్ ఆఫ్ మాస్ మూవీ అని చెప్పడంలో ఎలాంటి డౌట్స్ అక్కర్లేదు. డేకేడ్ బెస్ట్ ఇంటర్వెల్ బ్యాంగ్ అంటే ఇప్పటికి దాకు మహారాజ్ అనే చెప్పాలి. ఇక బాలయ్య వింటేజ్ మాస్ మొత్తం చూపించారులే అనుకునే టైమ్ లో బాలయ్య మాస్ దాహం మాత్రం ఇప్పట్లో తీరేది కాదని సరికొత్త మాస్ ని పరిచయం చేసాడు దర్శకుడు గోపీచంద్ మలినేని. లేటెస్ట్‌గా వచ్చిన ఎన్బీకె 111 టీజర్ చూస్తే.. ఈ విషయం అర్థమవుతుంది. ఈసారి వింటేజ్ బాలయ్యను కాకుండా.. న్యూ ఏజ్ బాలయ్యను చూపించాడు. ఈ టీజర్ చూస్తే.. స్టైలిష్ లుక్‌తో బాలకృష్ణ మాస్‌ను 'జెన్–జీ' ట్రెండ్‌కు తగ్గట్టుగా ప్రెజెంట్ చేయబోతున్నాడు గోపీచంద్. దానికి తోడు.. బాలయ్య అంటే ఊగిపోయే తమన్, మరోసారి తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో పూనకాలు తెప్పించాడు. ఏదేమైనా.. గాడ్ ఆఫ్ మాసెస్ అంటే ఆ మాత్రం ఉంటది మరి!

## సింగీతం.. దర్శక భీష్మాచార్యులు

### సింగ్ గీతం విజయం సాధించాలన్న చిరంజీవి



తెలుగు సినిమా పరిశ్రమకు సింగీతం శ్రీనివాసరావు భీష్మాచార్యుడని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. 94 ఏళ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు ప్రయోగాత్మకంగా తెరకెక్కించిన చిత్రం 'సింగ్ గీతం' . నాగ్ అశ్విన్ నిర్మాతగా వ్యవహరించారు. జూన్ 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతూ చిరంజీవి పోస్ట్ పెట్టారు. సింగీతం శ్రీనివాసరావు.. తెలుగు సినిమా పరిశ్రమకు ఆస్తి, ఒక నిధి. దర్శకుడిగా ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించడమే కాకుండా, ఎంతోమంది కళాకారులకు అవకాశాలు కల్పించి వారి జీవితాలకు మార్గదర్శకుడయ్యారు. అలాంటి మహోన్నత వ్యక్తి దర్శకత్వంలో రూపొందిన 'సింగ్ గీతం' ఈనెల 12న విడుదల కానుంది. ఇది ఇండియన్ సినిమాలో మరొక మైలురాయిగా నిలవాలని, పెద్ద విజయం సాధించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అలాగే ఇలాంటి పెద్దలను గౌరవిస్తూ, వారి అనుభవాన్ని కొత్తతరానికి అందించే ఆలోచనతో ఈ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత నాగ్ అశ్విన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఒకవైపు ఆనాటితరానికి ప్రతినిధిగా నిలిచిన సింగీతం మరోవైపు ఈతరం ఆలోచనలను ప్రతిబింబించే నాగ్ అశ్విన్.. వీరి కాంబో ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. అలాగే ఈ చిత్రానికి, నాకెంతో ఇష్టమైన దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించడం మరింత ఉత్సాహాన్ని కలగజేస్తుంది' అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇందులోభాగమైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అయాన్, అహల్య, శాలిని ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం 'సింగ్‌గీతం'. ఇది ఓ గ్రామంలోని ప్రజలకు ఎదురైన వింత సమస్య చుట్టూ తిరిగే కథ. కొన్ని అనూహ్య పరిణామాల తర్వాత ఆ ఊరి వాసుల సాధారణ మాటలన్నీ పాటలుగా మారిపోతాయి. ఈ నేపథ్యంలో ఆ గ్రామస్థుల గందరగోళాన్ని.. తమ వింత పరిస్థితికి సమాధానం వెతికే ప్రయత్నాల్ని ఇందులో వినోదాత్మకంగా ఆవిష్కరించారు. ఇలాంటి సీనియర్ దర్శకులను గౌరవిస్తూ, వారి అపారమైన అనుభవాన్ని కొత్త తరానికి అందించాలనే అద్భుతమైన ఆలోచనతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ నిర్మాత నాగ్ అశ్విన్‌ను చిరంజీవి ప్రత్యేకంగా అభినందించారు.

## దురంధర్ బాగా నచ్చింది : పవన్ కళ్యాణ్



ఈ మధ్య కాలంలో ఇండస్ట్రీలో సూపర్ హిట్ అందుకున్న చిత్రం 'ధురంధర్'పై ఇప్పటికే సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా దీని ఫ్యాన్స్ లిస్ట్‌లో అగ్ర కథానాయకుడు పవన్ చేరారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన 'ధురంధర్', 'బారాముల్లా' చిత్రాల గురించి మాట్లాడారు. 'ధురంధర్' మొదటి భాగం తనకు నచ్చిందని పవన్ చెప్పారు. కథను చాలా ధైర్యంగా చూపించారని అన్నారు. దర్శకుడు ఇలాంటి గొప్ప కథను తెరకెక్కించిన విధానం ఆకట్టుకుందన్నారు. ముఖ్యంగా మేకింగ్ స్టైల్ బాగుందని ప్రశంసించారు. తాను బిజీగా ఉండడం వల్ల 'ధురంధర్ 2' చూడలేకపోయినట్లు వెల్లడించారు. ఇక తనకు హారర్ జానర్ సినిమాలంటే ఇష్టమని తెలిపిన పవన్ 'బారాముల్లా' గురించి ప్రస్తావించారు. 1980ల చివర్లో తాను షూటింగ్‌ల కోసం శ్రీనగర్ వెళ్లిన రోజులను గుర్తుచేసుకున్నారు. 'నాకు హారర్ సినిమాలు చూడడం అంటే ఆసక్తి. అవి మన మనసును కథలో పూర్తిగా లీనం చేస్తాయి. నాకు నిద్ర రానప్పుడు ఏదైనా హారర్ సినిమా చూస్తాను. కశ్మీర్ నేపథ్యంలో తెరకెక్కిన 'బారాముల్లా' నాకు పాత జ్ఞాపకాలను గుర్తుచేసింది.

## కళ్ళు చెదిరే గెటప్ లో ఐశ్వర్య లేటెస్ట్ లుక్!



స్వర్గీయ నటులు రాజేష్ కూతురుగా సినీ ఇండస్ట్రీ లోకి చైల్డ్ ఆర్టిస్ట్ గా అడుగుపెట్టింది ఐశ్వర్య రాజేష్. ముద్దు ముద్దు మాటలతో రాజేంద్రప్రసాద్ రాంబంటు సినిమాలో తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. తమిళంలో ఎక్కువగా సినిమాలు చేస్తూ హీరోయిన్గా స్థిరపడింది. ఇక తెలుగులో మళ్ళీ అదే రాజేంద్రప్రసాద్ లీడ్ రోల్ పోషించిన కౌసల్య కృష్ణమూర్తి సినిమా ద్వారా నటిగా తెలుగు తెరకు పరిచయమైన ఈమె..ఆ తర్వాత వరల్డ్ ఫేమస్ లవర్ , టక్ జగదీష్ అంటూ పలు చిత్రాలు చేసి తెలుగు ప్రేక్షకులను పలకరించింది.గత ఏడాది అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్ సరసన భాగ్యం పాత్రలో సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమా చేసి అదరగొట్టేసింది. ఈ పాత్రకు ఐశ్వర్య తప్ప మరొకరు న్యాయం చేయలేరు అనే రేంజ్ లో నటించి అందరి దృష్టిని ఆకట్టుకుంది ఐశ్వర్య. ఈ సినిమాతో ఇండస్ట్రీ హిట్ ను తన ఖాతాలో వేసుకున్న ఈమె ఈ సినిమా తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంటుందని అందరూ అనుకున్నారు. కానీ ఆ సమయంలో అనుకున్నంత స్థాయిలో అవకాశాలు లభించలేదు. దాంతో షాపింగ్ మాల్స్ ఓపెనింగ్ కి వెళ్తూ సందడి చేసిన ఐశ్వర్య రాజేష్.. ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా మారిందిఇకపోతే ప్రస్తుతం ఈమె పలు భాషా చిత్రాలలో నటిస్తూ బిజీగా ఉన్నప్పటికీ.. మరొకవైపు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. వాస్తవానికి ఐశ్వర్య రాజేష్ నటిగానే కాకుండా తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాషన్ సెన్స్ ను కూడా కలిగి ఉంది. ట్రెడిషనల్ డ్రెస్ ల నుండి వెస్ట్రన్ స్టైల్ వరకు అన్నింటిలో కూడా తనదైన శైలిని ప్రదర్శిస్తూ అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న ఐశ్వర్య ఒకవైపు సాంప్రదాయంగా పట్టు చీరలు, అందమైన లెహంగాలు, మోడ్రన్ డిజైనర్ శారీలలో ఆకర్షణీయంగా కనిపిస్తూ.. ట్రెడిషనల్ వేర్ లో కూడా పర్ఫెక్ట్ నిరూపించుకుంటోంది. సాంప్రదాయంగానే కాదు బోర్డ్ రూమ్ మీటింగ్స్ లేదా రెడ్ కార్పెట్ ఈవెంట్ల కోసం తరచుగా మెరూన్ లేదా ఇతర డార్క్ కలర్ వెస్ట్ కోట్ అండ్ ట్రౌజర్ సెట్లను ధరిస్తూ ప్రేక్షకులను మెస్మరైజ్ చేసే ఈమె తాజాగా మరో ఔట్ఫిట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

## దర్శకుడి ఆరోపణలపై స్పందించిన నటి వరలక్ష్మీ

### అవసరమైనప్పుడల్లా తాను అందుబాటులో ఉన్ననన్న వరలక్ష్మీ



తనపై దర్శకుడు సంజీవ్ మేగోటి చేసిన ఆరోపణలను నటి వరలక్ష్మీ శరత్‌కుమార్ తిప్పికొట్టారు. ఆయన దర్శకత్వంలో ఆమె నటించిన 'పోలీస్ కంప్లైంట్' చిత్రం జూన్ 12న విడుదలవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్ కు వరలక్ష్మి సహకరించలేదని, డబ్బులు తీసుకొని కూడా ఇంటర్వ్యూలు ఇవ్వకపోవడం వల్ల భారీ నష్టం వాటిల్లిందని దర్శకుడు ఇటీవల ఆరోపించారు.

ఈ వివాదంపై వరలక్ష్మి స్పందిస్తూ... చిత్ర బృందానికి అవసరమైనప్పుడల్లా తాను అందుబాటులోనే ఉన్నానని, సినిమాకు సంబంధించిన వేడుకల్లో పాల్గొన్నానని స్పష్టం చేశారు. వేదికపై దర్శకుడు ఏం మాట్లాడారో తనకు పూర్తిగా తెలియదన్నారు. కొన్ని విషయాల్లో తనకంటూ సొంత అభిప్రాయాలు ఉంటాయని, అందుకే చిత్రబృందం చేస్తున్న ఆరోపణల గురించి బహిరంగంగా చర్చించి వివాదాన్ని పెద్దది చేయడం ఇష్టం లేదని తెలిపారు. తాను అందరిలా ఆరోపణలు చేయలేనని పేర్కొన్నారు. తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళతానని ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన నోట్ ద్వారా స్పష్టం చేస్తూ ఈ వివాదానికి చెక్ పెట్టే ప్రయత్నం చేశారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com